
DD9 వార్త
తెలుగు దినపత్రిక
సంపుటి : 01 సంచిక : 202 హైదరాబాద్, మార్చి, గురువారం 12, 2026 పేజీలు : 06 వెల : 3.00

## మంచి మాట

అమ్మని ప్రేమించటం గొప్ప కాదు..
అమ్మ నీ మీద చూపించే ప్రేమను
పూజించు..!!
తండ్రికి భయపడటం గొప్ప కాదు..
తండ్రి నీకు నేర్పిన నడవడిలో.. చూపిన
బాటలో నడిచి చూపించు..!!
గురువుకు నమస్కరించడం గొప్ప కాదు..
గురువు ఇచ్చిన జ్ఞానానికి విలువ
కల్పించు..!!

## ప్రతి గాయం ఒక సంతకమే..

### ఇన్‌స్టాలో మంచు మనోజ్ స్ఫూర్తిదాయక పోస్ట్



07

# దానం, కడియంకు క్లీన్ చిట్

**అనర్హత పిటిషన్లు కొట్టేసిన స్పీకర్**
**వారు పార్టీ మారారు అనేందుకు ఆధారాలు లేవు**
**మొత్తం 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలకు దక్కిన ఊరట**
**నేడు సుప్రీంకోర్టులో కీలకమైన విచారణ**



**హైదరాబాద్, (డిడి9 వార్త):** తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలక నిర్ణయం వెలువరించారు. కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి పార్టీ మారినట్లు తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ వారిపై దాఖలైన అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఈ మేరకు బుధవారం ఆయన తన తీర్పును ప్రకటించారు. దీంతో ఈ ఇద్దరు ..మిగతా 2లో

# రేవంత్ ఫ్లాప్

**రాజకీయ నేతలపై కవిత 'వన్ వర్డ్' కామెంట్స్ వైరల్**
**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఒక ఫ్లాప్ సీఎం అని విమర్శ**
**చంద్రబాబు పట్టుదల గ్రేట్ అని, జగన్ గట్టి లీడర్ అని ప్రశంస**
**పవన్ కల్యాణ్ ఒక నాన్ సీరియస్ వ్యక్తి అని వ్యాఖ్య**
**తెలంగాణకు కాబోయే సీఎం తానేనన్న కల్వకుంట్ల కవిత**




**హైదరాబాద్, (డిడి9 వార్త):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలుగు రాష్ట్రాల రాజకీయ నేతలపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో యాంకర్ అడిగిన ప్రశ్నలకు ఆమె ఒకే పదంలో స్పందిస్తూ పలువురు ప్రముఖులపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ..మిగతా 2లో

## బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదు..

## కేసీఆర్‌నే నా పార్టీలోకి ఆహ్వానిస్తా

**డాడీ, మోదీ, రేవంత్ రెడ్డిలే తన రాజకీయ ప్రత్యర్థులన్న కవిత**
**కష్టకాలంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా అండగా నిలవలేదని ఆవేదన**
**జైలు జీవితం తనను జగమొండిగా మార్చేసిందన్న జాగృతి అధ్యక్షురాలు**



# నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే

**ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నా**
**స్పీకర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా**
**అనర్హతపై వేసిన పిటిషన్లు చట్టబద్ధం కాదు**
**పార్టీ షోకాజ్ నోటీసులు కూడా ఇవ్వలేదు**
**అసెంబ్లీలోనూ బీఆర్ఎస్‌ను వ్యతిరేకించలేదు**
**ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్, (డిడి9 వార్త):** తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి గెలిచిన కొంతమంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేయడంతో వారికి ఊరట లభించింది. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ..మిగతా 2లో

# గ్యాస్ కొరతపై అపోహలొద్దు

**ప్రజలకు స్పష్టం చేసిన కేంద్రం**
**బుకింగ్ చేసిన రెండున్నర రోజుల్లో డెలివరీ**
**దేశీయ అవసరాల ఉత్పత్తి పెంపు**
**25 శాతం అదనంగా ఎల్పీజీ ఉత్పత్తి**
**హోర్ముజ్ ఉద్రిక్తతల ప్రభావం లేకుండా చర్యలు**
**ప్రత్యామ్నాయ మార్గాల్లో చమురు దిగుమతులు**
**త్వరలో భారత్‌కు రెండు భారీ ఎల్ఎన్జీ కార్గోలు**
**పంపిణీ వ్యవస్థపై కేంద్రం నిరంతర పర్యవేక్షణ**
**గ్యాస్ కొరతపై పుకార్లను నమ్మొద్దని వినియోగదారులకు కేంద్రం సూచన**



**హైదరాబాద్, (డిడి9 వార్త):** దేశవ్యాప్తంగా వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాపై నెలకొన్న అనుమానాలు, ఆందోళనలకు కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గ్యాస్ కొరత ఉందన్న ప్రచారం మధ్య వినియోగదారులకు ఊరటనిచ్చేలా కేంద్రం కీలక ప్రకటన చేసింది. గ్యాస్ సిలిండర్ బుక్ చేసిన ..మిగతా 3లో

## గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు తెలంగాణ వాసుల పాలిట శాపంగా మారాయి

**యుద్ధ క్షేత్రంలో చిన్నపిల్లలు, సామాన్యులు ప్రాణాలు కోల్పోతున్నారని హరీశ్ ఆవేదన**
**ఈ అశాంతి త్వరగా ముగిసిపోవాలని ఆకాంక్షించిన మాజీ మంత్రి**
**యుద్ధం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్న హరీశ్**



**హైదరాబాద్, (డిడి9 వార్త):** గల్ఫ్ దేశాల్లో కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ శాంతికి ముప్పుగా మారడమే కాకుండా, అక్కడున్న భారతీయులు, తెలంగాణ వాసుల పాలిట శాపంగా మారాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ..మిగతా 2లో

## దానం, కడియంలకు క్లీన్ చిట్ ఇవ్వడంపై కేటీఆర్ ఫైర్

**ఇది ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అన్న కేటీఆర్**
**కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికి క్లీన్ చిట్ ఇచ్చారని మండిపాటు**
**ప్రజాస్వామ్య విలువలు ఎక్కడున్నాయని ప్రశ్న**



**హైదరాబాద్, (డిడి9 వార్త):** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన క్లీన్ చిట్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కార్చిచ్చు రాజేసింది. దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం ..మిగతా 2లో

## నేను అసలు కాంగ్రెస్ సభ్యత్వమే తీసుకోలేదు

**పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో దానంకు క్లీన్ చిట్**
**తాను బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఎప్పుడూ పని చేయలేదన్న దానం**
**పార్టీ విప్‌ను కూడా ఉల్లంఘించలేదని వ్యాఖ్య**



**హైదరాబాద్, (డిడి9 వార్త):** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పు రాజకీయ దుమారం రేపుతున్న వేళ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తనపై ..మిగతా 3లో



# వెలుగుమట్ల బాధితులకు ఇళ్ల పట్టాల పంపిణీ

**భూదాన్ భూముల వివాదానికి ముగింపు**
**412 మంది పేదలకు హక్కు పత్రాల పంపిణీ**
**ఖమ్మం కలెక్టరేట్‌లో ప్రత్యేక కార్యక్రమం**
**హాజరైన మంత్రులు తుమ్మల, పొంగులేటి**
**311 మందికి అదే స్థలంలో భూమి, ఇంటి నిర్మాణం**
**101 మంది నిర్వాసితులకు వారి స్థలాల్లో ఇళ్లు**
**పేద కుటుంబాలకు ఊరట కల్పించిన ప్రభుత్వం**

**హైదరాబాద్, (డిడి9 వార్త):** ఖమ్మం జిల్లా వెలుగుమట్ల ప్రాంతంలో సంవత్సరాలుగా కొనసాగుతున్న భూదాన్ భూముల వివాదానికి చివరికి పరిష్కారం లభించింది. గుడిసెలు కోల్పోయిన పేద కుటుంబాలకు ..మిగతా 3లో

## గ్యాస్ సిలిండర్ పేరుతో సైబర్ మోసాలు


**జాగ్రత్తగా ఉండాలని పోలీసుల హెచ్చరిక**
**ప్రజలకు సీపీ సజ్జనార్ కీలక సూచనలు**
**అనుమానిత లింకులు వాడొద్దని పిలుపు**
**ఆన్‌లైన్‌లో అధికారిక సైట్లలోనే బుకింగ్**
**నకిలీ వెబ్‌సైట్లతో జాగ్రత్తగా ఉండాలన్న సీపీ**
**ప్రజల అవసరాలే లక్ష్యంగా కేటుగాళ్ల దోపిడీ**

**హైదరాబాద్, (డిడి9 వార్త):** దేశంలో గ్యాస్ సిలిండర్ల సరఫరా గురించి వస్తున్న వార్తల నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ హెచ్చరించారు. గ్యాస్ కొరత ఉందనే వార్తలను ఆసరాగా తీసుకుని అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని కేటుగాళ్లు మోసాలకు దిగుతున్నారని ఆయన తెలిపారు. సోషల్ మీడియా, వాట్సాప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా నకిలీ ప్రకటనలు పంపుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని చెప్పారు. ఈ విషయంపై ..మిగతా 3లో



# నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే

మొదటిపేజీ తరువాయి



స్పందిస్తూ స్పీకర్ తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

స్పీకర్ ఇచ్చిన తీర్పు వాస్తవ పరిస్థితులను ప్రతిబింబిస్తోందని కడియం శ్రీహరి పేర్కొన్నారు. తాను మరియు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ మారినట్లు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టంగా చెప్పడం సంతోషకరమని అన్నారు. తమపై వేసిన అనర్హత పిటిషన్లు చట్టబద్ధం కావని ఈ తీర్పుతో నిర్ధారణ అయ్యిందని చెప్పారు.ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమపై అనవసరంగా పిటిషన్లు వేసారని ఆరోపించారు. చట్టపరంగా అవి సరైనవి కావని స్పీకర్ తీర్పుతో స్పష్టమైందని అన్నారు. ఇలాంటి ఆరోపణలు చేసే వారు ఇప్పుడు అయినా వాస్తవాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు.

పార్టీ ఫిరాయింపుల విషయంలో నిబంధనలు స్పష్టంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఒక ఎమ్మెల్యే పార్టీ మారితే ముందు ఆ పార్టీ షోకాజ్ నోటీసు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. కానీ తనకు ఎప్పుడూ అలాంటి నోటీసు ఇవ్వలేదని స్పష్టం చేశారు. తాను పార్టీ మారినట్లయితే బీఆర్ఎస్ పార్టీ అధికారికంగా పిటిషన్ వేయాల్సి ఉండేదని అన్నారు.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కడియం శ్రీహరి ప్రశ్నించారు. తాను పార్టీ మారినట్లయితే ఎందుకు పార్టీ తరఫున పిటిషన్ వేయలేదని ఆయన నిలదీశారు. పార్టీ నాయకత్వం నుంచి కూడా తనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు.

తాను ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీ శాసన సభ్యుడిగానే కొనసాగుతున్నానని కడియం శ్రీహరి స్పష్టం చేశారు. అధికారికంగా కూడా తమ సభ్యత్వంలో ఎలాంటి మార్పు లేదని తెలిపారు. తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని ఆయన మరొక్కసారి పేర్కొన్నారు.అయితే పార్టీ అధినాయకత్వంతో మాత్రం కొంత దూరంగా ఉన్నామని ఆయన అన్నారు. వ్యక్తిగత అభిప్రాయ భేదాలు ఉండొచ్చని కానీ పార్టీని విడిచిపెట్టలేదని చెప్పారు. ఇప్పటికీ తమ జీతం నుంచి ప్రతి నెల బీఆర్ఎస్ ఎల్పీకి రూ.5 జమ అవుతోందని ఆయన వెల్లడించారు.

తాను ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్నానని కడియం శ్రీహరి తెలిపారు. రాజకీయ ఆరోపణల కంటే ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడమే ముఖ్యమని చెప్పారు.ఈ సందర్భంగా గత రాజకీయ పరిణామాలను కూడా కడియం శ్రీహరి ప్రస్తావించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఇతర పార్టీల నుంచి పలువురు ఎమ్మెల్యేలను తమ పార్టీలోకి చేర్చుకున్నారని గుర్తు చేశారు. ఆ సమయంలో పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించలేదా అని ప్రశ్నించారు.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇతర పార్టీలకు చెందిన నాయకులను పార్టీలో చేర్చుకోవడమే కాకుండా వారికి మంత్రి పదవులు కూడా ఇచ్చారని ఆయన అన్నారు. అప్పట్లో అవి తప్పుగా అనిపించలేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు మాత్రం అదే విషయంపై విమర్శలు చేయడం తగదని వ్యాఖ్యానించారు.పార్టీ ఫిరాయింపులకు అసలు సూత్రధారులు ఎవరో ప్రజలకు తెలుసని కడియం శ్రీహరి అన్నారు. గతంలో జరిగిన రాజకీయ పరిణామాలను ప్రజలు మర్చిపోలేదని చెప్పారు. రాజకీయ నాయకులు మాట్లాడేటప్పుడు గతాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలని సూచించారు.

ఇక ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన కొంతమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారనే ఆరోపణల నేపథ్యంలో ఈ వివాదం ప్రారంభమైంది. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోందని పేర్కొంటూ బీఆర్ఎస్ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. అనంతరం ఈ విషయం సుప్రీంకోర్టు దాకా వెళ్లింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు కూడా ఈ కేసుపై గమనిక తీసుకుంది.

సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ అనర్హత పిటిషన్లపై విచారణ పూర్తి చేసి నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించింది. మార్చి 12వ తేదీలోగా తుది నిర్ణయం ప్రకటించాలని సూచించింది.ఈ ఆదేశాల మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విడతల వారీగా విచారణ చేపట్టారు. మొత్తం పది మంది ఎమ్మెల్యేలపై వచ్చిన ఆరోపణలను పరిశీలించారు. ఇప్పటికే ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై వచ్చిన పిటిషన్లను కొట్టివేసి వారికి క్లీన్ చిట్ ఇచ్చారు.

తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరియు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిటిషన్లపై కూడా విచారణ పూర్తి చేశారు. నాలుగు రోజుల క్రితం విచారణ ముగిసిన తర్వాత తీర్పును రిజర్వ్ చేశారు. అనంతరం బుధవారం స్పీకర్ తుది నిర్ణయాన్ని ప్రకటించారు.ఇద్దరు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు నిరూపించే స్పష్టమైన ఆధారాలు లేవని స్పీకర్ తన తీర్పులో పేర్కొన్నారు. అందువల్ల అనర్హత పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఇద్దరు ఎమ్మెల్యేలకు పెద్ద ఊరట లభించింది.

ఈ నిర్ణయంతో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలందరికీ ఉపశమనం లభించినట్లైంది. గత కొంతకాలంగా ఈ అంశం తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠను రేకెత్తించింది. ఇప్పుడు స్పీకర్ తీర్పుతో ఆ వివాదానికి తాత్కాలిక ముగింపు వచ్చినట్లయింది.అయితే ఈ అంశంపై రాజకీయ వాదోపవాదాలు ఇంకా కొనసాగుతున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి. భవిష్యత్తులో కూడా ఈ అంశం తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా ఉండే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# దానం, కడియంకు క్లీన్ చిట్

మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యేలపై నమోదైన అనర్హత ప్రక్రియకు ముగింపు పలికినట్లైంది.

ఈ అంశంపై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరగనున్న నేపథ్యంలో స్పీకర్ ముందుగానే తన నిర్ణయాన్ని వెల్లడించడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదే వ్యవహారంలో ఇప్పటివరకు పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొన్న మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చినట్లైంది.

**ఫిరాయింపు ఆరోపణల నేపథ్యంలో వివాదం**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్ర రాజకీయాల్లో పార్టీ మార్పుల అంశం తీవ్ర చర్చకు దారి తీసింది. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు అధికార పార్టీతో సన్నిహితంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు రాజకీయంగా దుమారం రేపాయి.

ఈ నేపథ్యంలో కొందరు ఎమ్మెల్యేలపై ఫిరాయింపు చట్టం కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వచ్చాయి. ముఖ్యంగా దానం నాగేందర్, కడియం శ్రీహరి అధికార పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, సభల్లో కూడా అధికార పార్టీ వైఖరికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ వారి అనర్హత కోరుతూ పిటిషన్లు దాఖలయ్యాయి.

**స్పీకర్ ముందుకు వచ్చిన పిటిషన్లు**

ఈ ఆరోపణల నేపథ్యంలో కొందరు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఆశ్రయించారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి తమ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ అధికార పార్టీలో చేరారని పేర్కొంటూ వారిపై అనర్హత చర్యలు తీసుకోవాలని కోరుతూ పిటిషన్లు సమర్పించారు.

ఈ పిటిషన్లను స్వీకరించిన స్పీకర్ కార్యాలయం సంబంధిత అంశాలపై సమగ్ర పరిశీలన చేపట్టింది. ఇరు పక్షాల వాదనలు వినిపించుకునే అవకాశం కల్పించింది. ఎమ్మెల్యేల నుంచి కూడా వివరణ కోరింది.

**ఆధారాలు లేవని స్పీకర్ అభిప్రాయం**

పిటిషన్లపై విచారణ అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి అధికార పార్టీలో చేరినట్లు నిర్ధారించే స్పష్టమైన ఆధారాలు లేవని ఆయన తన తీర్పులో పేర్కొన్నారు.

ఫిరాయింపు చట్టం ప్రకారం ఒక ప్రజాప్రతినిధి తన పార్టీని అధికారికంగా వీడి మరో పార్టీలో చేరినట్లు నిర్ధారణ కావాలంటే తగిన ఆధారాలు ఉండాలని స్పీకర్ పేర్కొన్నారు. అయితే ఈ కేసులో అలాంటి ఆధారాలు తమ ముందుకు రాలేదని తెలిపారు. ఈ కారణాల వల్లే ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు స్పష్టం చేశారు.

**సుప్రీంకోర్టు విచారణకు ముందు నిర్ణయం**

ఈ వ్యవహారంపై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరగనున్న విషయం తెలిసిందే. ఫిరాయింపు ఆరోపణలపై స్పీకర్ చర్యలు తీసుకోవాలని కోరుతూ కొన్ని పిటిషన్లు అత్యున్నత న్యాయస్థానంలో కూడా దాఖలయ్యాయి. ఈ నేపథ్యంలోనే స్పీకర్ ముందుగానే నిర్ణయం ప్రకటించినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. తద్వారా అసెంబ్లీ స్పీకర్ కార్యాలయం తన అధికార పరిధిలో కేసులను పరిశీలించి నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసినట్లైంది. ఈ కేసుతో కలిసి ఇప్పటివరకు పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొన్న మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చినట్లు అయింది. గతంలో కూడా ఇలాంటి పిటిషన్లపై విచారణ జరిపిన స్పీకర్ తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ పలు కేసులను కొట్టివేశారు. దీంతో



ఫిరాయింపు చట్టం అమలు విషయంలో స్పీకర్ పాత్రపై మరోసారి చర్చ మొదలైంది. ఒకవైపు అధికార పార్టీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలు వస్తుండగా, మరోవైపు చట్టపరమైన ఆధారాల మేరకే నిర్ణయాలు తీసుకుంటున్నామని స్పీకర్ వర్గాలు చెబుతున్నాయి.

**ఫిరాయింపు చట్టం నేపథ్యం**

దేశంలో ప్రజాప్రతినిధుల పార్టీ మార్పులను నిరోధించేందుకు 1985లో ఫిరాయింపు నిరోధక చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని పదో షెడ్యూల్‌గా భారత రాజ్యాంగంలో చేర్చారు. ఈ చట్టం ప్రకారం ఒక ఎమ్మెల్యే లేదా ఎంపీ తన పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తే లేదా అధికారికంగా మరో పార్టీలో చేరితే అతడిని అనర్హుడిగా ప్రకటించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది. అయితే ఈ చట్టాన్ని అమలు చేసే విషయంలో తుది నిర్ణయం సంబంధిత సభాధ్యక్షుడిదే కావడంతో చాలా సందర్భాల్లో రాజకీయ వివాదాలు తలెత్తుతున్నాయి. స్పీకర్ తాజా నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. అధికార పార్టీ వర్గాలు ఈ నిర్ణయాన్ని స్వాగతించాయి. చట్టపరమైన ఆధారాలు లేకుండా అనర్హత చర్యలు తీసుకోవడం సరికాదని వారు పేర్కొంటున్నారు.

మరోవైపు ప్రతిపక్షాలు మాత్రం ఈ నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించే విధంగా స్పీకర్ వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నాయి. ఈ అంశాన్ని న్యాయస్థానంలో కూడా ప్రస్తావిస్తామని పేర్కొంటున్నాయి.

**సుప్రీంకోర్టు వైపు దృష్టి**

ఇప్పటికే ఈ వ్యవహారం సుప్రీంకోర్టు దృష్టికి వెళ్లిన నేపథ్యంలో గురువారం జరిగే విచారణపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. స్పీకర్ తీసుకున్న తాజా నిర్ణయాన్ని కోర్టు ఎలా పరిగణలోకి తీసుకుంటుందన్నది కీలకంగా మారింది. మొత్తంగా చూస్తే తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన ఫిరాయింపు వివాదానికి స్పీకర్ తాజా నిర్ణయం మరో మలుపు తీసుకొచ్చింది. అయితే ఈ వ్యవహారం పూర్తిగా ముగిసిందా లేక న్యాయస్థానంలో మరో దశకు వెళ్లనుందా అన్నది రాబోయే పరిణామాలపై ఆధారపడి ఉంది.

# రేవంత్ ఫ్లాప్

మొదటిపేజీ తరువాయి



రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి.

ఇంటర్వ్యూలో భాగంగా తెలంగాణ నేతల గురించి కవిత తనదైన శైలిలో స్పందించారు. తన తండ్రి, మాజీ సీఎం కేసీఆర్‌ను "గొప్ప ఉద్యమ నాయకుడు" అని అభివర్ణించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాత్రం "ఫ్లాప్ సీఎం" అంటూ ఘాటుగా విమర్శించారు. బీజేపీ నేత ఈటెల రాజేందర్‌ను "గట్టి ఫైటర్" అని పేర్కొన్న కవిత, మరో నేత ధర్మపురి అరవింద్‌ను "అబద్ధానికి ప్రతిరూపం" అని వ్యాఖ్యానించారు. బండి సంజయ్ గురించి మాట్లాడుతూ.. "అన్నను గెలవనివ్వరు, ఏమీ చేయనివ్వరు" అంటూ తన అభిప్రాయం చెప్పారు.

ఇదే క్రమంలో ఏపీ రాజకీయ నేతలపైనా కవిత తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడుతూ, "ఈ వయసులో అద్భుతమైన పట్టుదలతో మళ్లీ సీఎం అయ్యేవరకూ కొట్లాడారు, గ్రేట్" అని ప్రశంసించారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌ను "గట్టి లీడర్" అని, ఆయన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డిని "గుడ్ లీడర్" అని పేర్కొన్నారు. వైఎస్ షర్మిల ఏపీకి సీఎం కావాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇక, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను "నాన్ సీరియస్ పర్సన్" అని, నారా లోకేశ్ ఇంకా నేర్చుకుంటున్నారని అభిప్రాయపడ్డారు.

అన్నింటికన్నా ముఖ్యంగా తన గురించి తాను స్పందిస్తూ "ఫ్యూచర్ సీఎం ఆఫ్ తెలంగాణ" అని కవిత ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ, ఏపీకి చెందిన అధికార, ప్రతిపక్ష నేతలపై ఆమె చేసిన ఈ సూటి వ్యాఖ్యలతో కూడిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదు.. కేసీఆర్‌నే నా పార్టీలోకి ఆహ్వానిస్తా

- **బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదు.. కేసీఆర్‌నే నా పార్టీలోకి ఆహ్వానిస్తా**
- **డాడీ, మోదీ, రేవంత్ రెడ్డిలే తన రాజకీయ ప్రత్యర్థులన్న కవిత**
- **కష్టకాలంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా అండగా నిలవలేదని ఆవేదన**
- **జైలు జీవితం తనను జగమొండిగా మార్చేసిందన్న జాగృతి అధ్యక్షురాలు**
- **వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగే వరకు దీక్ష కొనసాగిస్తానని స్పష్టీకరణ**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తాను తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అవసరమైతే తన తండ్రి కేసీఆర్‌నే తన జాగృతి పార్టీలోకి ఆహ్వానిస్తానని ఆమె వ్యాఖ్యానించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఖమ్మం నుంచి తనను పోలీసులు బలవంతంగా తరలించిన తర్వాత హైదరాబాద్‌లో ఆమె మరోసారి దీక్షకు దిగారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తన రాజకీయ పోరాటం డాడీ (కేసీఆర్), మోదీ, రేవంత్ రెడ్డిలతోనే ఉంటుందని తేల్చి చెప్పారు. పార్టీ నిలబడాలంటే ప్రత్యర్థులతో కొట్లాడక తప్పదని వ్యాఖ్యానించారు. లేఖ లీకైనప్పటి నుంచి కేసీఆర్, కేటీఆర్‌లతో తాను మాట్లాడలేదని, కేవలం తల్లితో మాత్రమే ఎమోషనల్‌గా టచ్‌లో ఉన్నానని వెల్లడించారు. 2022లో తనపై కేసు నమోదైనప్పటి నుంచి ఎన్నో ఇబ్బందులు పడ్డానని, ఆ సమయంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

"జైలు జీవితం నన్ను జగమొండిని చేసింది. నా ఈ పరిస్థితికి కారణమైన వారు కచ్చితంగా అనుభవిస్తారు" అని కవిత హెచ్చరించారు. భవిష్యత్తులో తెలంగాణ అస్తిత్వమే మదర్ బోర్డుగా పనిచేసే కొత్త పార్టీ వస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం రాజ్యాంగం పట్టుకుని మాట్లాడే రాహుల్ గాంధీ, పేదల సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని ఆమె ప్రశ్నించారు.

ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితులకు న్యాయం చేయాలంటూ కవిత చేపట్టిన దీక్షను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున భగ్నం చేసి ఆమెను హైదరాబాద్‌కు తరలించారు. అయితే బాధితులకు కొత్త ఇళ్లు కట్టించి, ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు తన నిరాహార దీక్ష ఆపబోనని కవిత స్పష్టం చేశారు. భూముల రేట్లు పెరగడంతో పెద్దలకు కట్టబెట్టేందుకే పేదల ఇళ్లు కూల్చేశారని ఆమె ఆరోపించారు.

# గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు తెలంగాణ వాసుల పాలిట శాపంగా మారాయి

మొదటిపేజీ తరువాయి



యుద్ధ క్షేత్రంలో నిరపరాధులైన చిన్నపిల్లలు, సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ అశాంతి త్వరగా ముగిసి అంతటా శాంతి వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.

ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో జీవనోపాధి పొందుతున్న భారతీయులు, అందునా తెలంగాణ వాసులు ప్రస్తుత పరిస్థితుల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు గుర్తుచేశారు. యుద్ధం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, దీనివల్ల పేద, మధ్యతరగతి ప్రజల పరిస్థితి దయనీయంగా మారుతోందని పేర్కొన్నారు. కేవలం అంతర్జాతీయ పరిస్థితులే కాకుండా, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా ఆయన ఈ సందర్భంగా విమర్శలు గుప్పించారు.

ముస్లిం సమాజానికి కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇమామ్‌లు, మౌజన్‌లకు అందాల్సిన నెలసరి భత్యాలను ప్రభుత్వం చెల్లించకుండా ఎగ్గొడుతోందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం పేదలకు రూ. 5 వేల ఆర్థిక సాయం అందించగా, కాంగ్రెస్ దానిని రూ. 10 వేలకు పెంచుతామని చెప్పి ఇప్పుడు మొహం చాటేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేను అసలు కాంగ్రెస్ సభ్యత్వమే తీసుకోలేదు

మొదటిపేజీ తరువాయి



వస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. ముఖ్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. స్పీకర్ తనకు క్లీన్ చిట్ ఇవ్వడంపై స్పందిస్తూ, తాను ఎక్కడా నిబంధనలను ఉల్లంఘించలేదని స్పష్టం చేశారు.

"ముఖ్యమంత్రి పదవి పోయిందని కేసీఆర్ కంటే కేటీఆరే ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. పదవి తమ ఆస్తి అని కొందరు భ్రమ పడుతున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎంత ప్రయత్నించినా సీఎంను డీమోరలైజ్ చేయడం వారి వల్ల కాదు" అని దానం ఎద్దేవా చేశారు. అసలు నిన్న జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశానికి తనను ఎందుకు పిలవలేదని ఆయన ప్రశ్నించారు.

తాను కేవలం పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేశానని, ఎక్కడా అధికారికంగా కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేదని దానం వెల్లడించారు. శాసనసభలో పార్టీ విప్‌ను ఎప్పుడూ ఉల్లంఘించలేదని, పార్టీకి వ్యతిరేకంగా పనిచేయలేదని గుర్తు చేశారు. ఒకవేళ స్పీకర్ తీర్పు తనకు వ్యతిరేకంగా వచ్చినా, యుద్ధ రంగం నుండి వచ్చిన వాడిలా ఉప ఎన్నికల్లో గెలిచి చూపేవాడినని ధీమా వ్యక్తం చేశారు.

తాను సికింద్రాబాద్ ఎంపీగా ఓడిపోవడానికి బీఆర్ఎస్, బీజేపీల అపవిత్ర కలయికే కారణమని ఆయన ఆరోపించారు. ఒకవేళ తాను ఎంపీగా గెలిచి ఉంటే ఈ వివాదమే ఉండేది కాదన్నారు. ఖైరతాబాద్ ప్రజల సైనికుడిగా పనిచేస్తానని, రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ ఆశించినట్టే ఫలితాలు ఉంటాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేవలం వ్యక్తిగత స్వార్థం కోసమే ప్రతిపక్షాలు సీఎంపై బురద చల్లుతున్నాయని మండిపడ్డారు.

# దానం, కడియంలకు క్లీన్ చిట్ ఇవ్వడంపై కేటీఆర్ ఫైర్

మొదటిపేజీ తరువాయి

వ్యక్తం చేశారు.

దీనిని ప్రజాస్వామ్యంపై జరిగిన బహిరంగ దాడిగా కేటీఆర్ అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్ చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అపహాస్యం చేయడమేనని ఆయన మండిపడ్డారు. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను వాడుకుంటున్నారని, ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదని, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించే చర్య అని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు.





# ఈనెల 14 నుంచి 10వ తరగతి పరీక్షలు!

**బజార్ హత్నూర్, మార్చి11(డిడి9న్యూస్ ):-**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా మార్చి 14 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి, ఈ పరీక్షలు ఏప్రిల్ 16వ తేదీ వరకు కొనసాగనున్నాయి. విద్యార్థులు ముమ్మరంగా ప్రిపరేషన్ సాగిస్తున్నారు. మరోవైపు ఇప్పటికే విద్యార్థుల హాల్ టికెట్లు కూడా విడదలయ్యాయి. మీ సేవ కేంద్రాల ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. 8096958096 వాట్సాప్ నంబరు ద్వారా కూడా హాల్‌టికెట్లు పొందొచ్చు. విద్యార్థులు భయపడ కుండా ఆత్మవిశ్వాసంతో రాయాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా విద్యార్థులకు సూచించారు. ఈ సారి రాష్ట్ర వ్యాప్తం గా మొత్తంగా 5,28,239 మంది పరీక్షలకు హాజరవుతున్నారు. వీరిలో రెగ్యుల ర్ విద్యార్థులు 5,17,727 మంది ఉన్నారు. 5,329 ప్రభుత్వ పాఠశాలల నుంచి 2,07,573 మంది, 1,057 గురుకులాల నుంచి 60, 139 మంది, 5,288 ప్రైవే ట్, ఎయిడెడ్ పాఠశాలల నుంచి 2,50,015 మంది పరీక్షలు రాయనున్నారు. ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సులువుగా చేరుకునేం దుకు హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్‌ను కూడా ముద్రించారు. మొబైల్ ఫోన్ ద్వారా దీనిని స్కాన్ చేస్తే రూట్ మ్యాప్ ఆటోమెటిక్‌గా ఓపెన్ అవుతుంది. పదో తరగతి పరీక్షలు జీవితంలో ఒకసారి మాత్రమే జరుగుతాయి. అందువల్ల విద్యార్థులు పాఠ్యాంశాలు చదివి వాటిని రాయడం ద్వారా ఎక్కువ కాలం గుర్తుంటాయి. అప్పుడు పరీక్షలో సమాధానాలు చక్కగా గుర్తుపెట్టుకుని రాయడానికి అవకాశం ఉంటుందని పాఠశాల విద్య డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. సీ సీ కెమెరాల ముందే పరీక్ష పేపర్ ఓపెన్ చేసేలా ఏర్పాట్లు చేశారు.

# హైదరాబాద్‌లో దోశ, పూరి, వడ బంద్.

**బజార్హత్నూర్, మార్చి 11(డిడి9వార్త ):-**

ఇరాన్ ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం కారణంగాగ్యాస్‌కొరతదీంతోతాత్కాలికంగా మూసివేతదిశగా హోటళ్లు, హాస్టళ్లు, మెస్‌లు మెనూను కుదించి, ధరలు పెంచిన మరి కొన్ని హోటళ్లు వండేందుకు ఎక్కువ నూనె తీసుకునే, ఎక్కువ సమయం తీసుకునే టీ, కాఫీ, చపాతీ, దోశ, పూరిలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన హైదరాబాద్ ఐటీ కారిడార్ హోటళ్ల అసోసియేషన్ ఎక్కువ సేపు వండే వంటలను తగ్గించి అన్నం, సాంబార్, పప్పు, రసంలనే వడ్డిస్తున్న హైదరాబాద్‌లోని పీజీ హాస్టళ్లు, మెస్‌లు రెండు, మూడు రోజులైతే వీటిని పూర్తిగా నిలిపివేసి, హాస్టళ్లను తాత్కాలికంగా మూసివేయడం తప్పదని తెలిపిన నిర్వాహకులు రవాణా ఛార్జీలు పెరగడంతో దోశ, పూరి, వడలపై కనీసం రూ.15.. ఇడ్లీ, ఉప్మా లాంటి వాటిపై కనీసం రూ.10 వరకు పెంచిన పెద్ద హోటళ్ళు.



# సాధు సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్.



- **మనం ధర్మాన్ని కాపాడితే**
- **ధర్మమే మనల్ని కాపాడుతుంది నా నియోజకవర్గంలో చిన్న గ్రామమైన తేజాపూర్ లో ఇంత పెద్ద ఎత్తున సాధు సమ్మేళనం జరగడం అదృష్టంగా భావిస్తున్నా**

**ఆదిలాబాద్,నెరడిగొండ మార్చ్ 11 (డి డి 9)**

నెరడిగొండమండలంలోని తేజాపూర్ గ్రామంలో జరుగుతున్న వేదాంత విజ్ఞాన మహా సభలు, సాధు సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్. హాజరయ్యారు. ఈ సందర్భంగా శివానంద భారతి గారు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం చేస్తామని కోరుకొని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారిని మొట్టమొదటగా కలిసి తెలియజేయగానే ధైర్యంగా ఉండండి అని ధైర్యం చెప్పి ఈయొక్క సమ్మేళనానికి అండగా నిలిచారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి ఘనంగా సన్మానించి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ.. శివానంద స్వామి గారు కలిసి సాకారం అందించాలని కోరారు. కానీ నా సాకారం కాదు దేవుడి ఆశీర్వాదంతోనే మీతో ఒకడిగా మీలో ఒకడిగా ఉంటానన్నారు. ఋషులు ఎన్నో తపస్సులు చేసి ధర్మాన్ని కాపాడుతున్నారని వారి మార్గదర్శనమీ మనకు నిదర్శనమని అన్నారు. మనం ధర్మాన్ని కాపాడితే ధర్మమే మనల్ని కాపాడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్యాస్ కొరతపై అపోహలొద్దు

**మొదటిపేజీ తరువాయి**

గ్యాస్ కొరతపై అపోహలొద్దు

తర్వాత రెండున్నర రోజుల్లోనే వినియోగదారుల వద్దకు చేరేలా చర్యలు తీసుకున్నామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. గతంలో కొన్ని ప్రాంతాల్లో కనిపించిన ఆలస్యాలను తగ్గించి సరఫరా వ్యవస్థను వేగవంతం చేసినట్లు తెలిపింది.పెట్రోలియం శాఖ అధికారుల ప్రకారం దేశీయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎల్పీజీ ఉత్పత్తిని గణనీయంగా పెంచారు. ప్రస్తుతం గ్యాస్ ఉత్పత్తిని సుమారు 25 శాతం వరకు పెంచినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ నిర్ణయంతో దేశంలో గ్యాస్ నిల్వలు పెరిగాయని అధికారులు పేర్కొన్నారు. దీనివల్ల గ్యాస్ సిలిండర్ల పంపిణీ వేగంగా జరుగుతుందని వివరించారు.

దేశంలో గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు చమురు సంస్థలు నిరంతరం పనిచేస్తున్నాయని కేంద్రం తెలిపింది. గృహ వినియోగంతో పాటు పారిశ్రామిక అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని సరఫరా నిర్వహిస్తున్నామని పేర్కొంది. ఎక్కడా అంతరాయం కలగకుండా పంపిణీ వ్యవస్థను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించింది.ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో ఏర్పడిన పరిస్థితుల కారణంగా గ్యాస్ సరఫరాపై సందేహాలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఏర్పడిన ఉద్రిక్తతలు చమురు సరఫరాపై ప్రభావం చూపుతాయనే ప్రచారం జరిగింది. దీంతో దేశంలో గ్యాస్ కొరత ఏర్పడుతుందేమోనన్న భయాలు వినియోగదారుల్లో కనిపించాయి.

అయితే ఈ ప్రచారాలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. హోర్ముజ్ జలసంధి మార్గం మాత్రమే కాకుండా ఇతర సురక్షిత సముద్ర మార్గాల ద్వారా కూడా చమురు దిగుమతులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భారత్ ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకున్నట్లు పేర్కొన్నారు.హోర్ముజ్ జలసంధి మార్గంలో ఎలాంటి సమస్యలు వచ్చినా దేశానికి అవసరమైన చమురు సరఫరా కొనసాగేందుకు ఇతర మార్గాలను వినియోగిస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. ఆ మార్గాల ద్వారా కూడా తగినంత పరిమాణంలో చమురు దిగుమతులు జరుగుతున్నాయని గణాంకాలతో వివరించింది. ప్రస్తుతం దేశంలో ఇంధన భద్రతకు ఎలాంటి ప్రమాదం లేదని కేంద్రం స్పష్టం చేసింది. అంతర్జాతీయంగా కొన్ని సవాళ్లు ఉన్నప్పటికీ వాటిని ఎదుర్కొనే సామర్థ్యం భారత్‌కు ఉందని అధికారులు తెలిపారు. సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కేంద్రం అనేక చర్యలు చేపడుతోందని చెప్పారు.గ్యాస్ నిల్వలను పెంచే దిశగా కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. త్వరలోనే రెండు భారీ ఎల్ఎన్జీ కార్గోలు భారత తీరానికి చేరుకోనున్నట్లు పెట్రోలియం శాఖ వెల్లడించింది. అవి చేరుకున్న తర్వాత గ్యాస్ లభ్యత మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

ఈ కార్గోలు దేశీయ గ్యాస్ నిల్వలను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు ముందుగానే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్యాస్ పంపిణీ వ్యవస్థను కూడా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని



కేంద్రం తెలిపింది. వినియోగదారులకు వేగంగా సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ముఖ్యంగా డీలర్ల స్థాయిలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా కట్టుదిట్టమైన నియంత్రణలు అమలు చేస్తున్నట్లు తెలిపింది.

గ్యాస్ ఏజెన్సీలు కూడా నిబంధనలు కచ్చితంగా పాటించాలని కేంద్రం ఆదేశించింది. వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని త్వరగా సిలిండర్లు సరఫరా చేయాలని సూచించింది. ఆలస్యం జరిగితే తగిన చర్యలు తీసుకునే అవకాశముందని కూడా హెచ్చరించింది.వినియోగదారులు గ్యాస్ బుకింగ్ చేసిన తర్వాత ఎక్కువ రోజుల పాటు వేచి ఉండాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ప్రస్తుతం బుకింగ్ చేసిన రెండున్నర రోజుల్లోనే సిలిండర్ అందేలా వ్యవస్థను మార్చినట్లు వెల్లడించారు.

దేశవ్యాప్తంగా గ్యాస్ సరఫరా పరిస్థితిని కేంద్రం దగ్గర నుంచి పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొంది. అవసరమైన చోట అదనపు నిల్వలను పంపించే ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపింది.సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మకూడదని కూడా కేంద్రం సూచించింది. గ్యాస్ కొరత ఉందన్న వార్తలు చాలావరకు ఆధారరహితమని అధికారులు పేర్కొన్నారు. సరైన సమాచారం కోసం అధికారిక వనరులను మాత్రమే విశ్వసించాలని వినియోగదారులను కోరారు.

ప్రస్తుతం దేశంలో గ్యాస్ సరఫరా సజావుగా కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఎలాంటి అత్యవసర పరిస్థితులు వచ్చినా వాటిని ఎదుర్కొనేందుకు అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే చేశామని తెలిపింది. మొత్తంగా గ్యాస్ కొరతపై వినియోగదారుల్లో నెలకొన్న ఆందోళనలను తొలగించే ప్రయత్నం కేంద్రం చేసింది. సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

# వెలుగుమట్ల బాధితులకు ఇళ్ల పట్టాల పంపిణీ

**మొదటిపేజీ తరువాయి**



ప్రభుత్వం న్యాయం చేస్తూ వారికి నివాస హక్కు పత్రాలను అందజేసింది. బుధవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో మొత్తం 412 మంది అర్హులైన పేదలకు హక్కు పత్రాలు పంపిణీ చేశారు. వీరిలో వెలుగుమట్ల ప్రాంతంలో నివసిస్తున్న 311 మందికి అదే ప్రాంతంలో స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకునేలా పత్రాలు ఇచ్చారు. మరో 101 మంది నిర్వాసితులకు వారి స్వస్థలాల్లోనే ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా పత్రాలు అందజేసింది. ఈ నిర్ణయం ద్వారా చాలా కాలంగా ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఊరట లభించింది.

కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వెలుగుమట్లలో పేదలను మోసం చేసిన మాఫియా గుంపులపై తీవ్రంగా స్పందించారు. పేదల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని కొందరు అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం ఉందని ఆయన అన్నారు. వేల రూపాయలు తీసుకుని సరైన వసతులు కల్పించకుండా పేదలను ఇబ్బందులకు గురిచేసిన ముఠాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని పేదలకు న్యాయం చేయడానికి ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు. పేదల ఆత్మగౌరవాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా పేద కుటుంబాలు భయభ్రాంతులు లేకుండా సురక్షితంగా జీవించగలవని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా పేదలకు ఇళ్ల కల్పనలో ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతోందని ఆయన అన్నారు. ఒకేసారి 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. పేదలకు సొంత ఇల్లు కల్పించడం ద్వారా వారి జీవన స్థాయిని మెరుగుపరచడమే లక్ష్యమని చెప్పారు.వెలుగుమట్లలో త్వరలోనే ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రేపే భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ఈ ఏడాది డిసెంబర్ 9 నాటికి లబ్ధిదారులు కొత్త ఇళ్లలోకి ప్రవేశించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు.

ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాక బాధిత కుటుంబాలు తమ ఇళ్లలో పాల పొంగించుకుని సంతోషంగా జీవించాలనే ఆశాభావం వ్యక్తం చేశారు. పేదలు ఎటువంటి భయం లేకుండా గౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పటికీ పేదలకు ఇళ్ల సమస్యను పరిష్కరించడంలో వారు విఫలమయ్యారని అన్నారు.

ఏడున్నరేళ్లుగా వెలుగుమట్లలో నివసిస్తున్న పేద కుటుంబాలకు న్యాయం చేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆయన విమర్శించారు. ఇప్పుడు మాత్రం పేదల పట్ల ప్రేమ చూపుతున్నట్టు మాట్లాడటం నాటకం మాత్రమేనని అన్నారు. ప్రజలు నిజాన్ని బాగా అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు.ప్రస్తుత ప్రభుత్వం నిజంగా పేదల కోసం పనిచేస్తోందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంలో నివాస గృహాలతో పాటు అవసరమైన మౌలిక వసతులను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించడంతో పాటు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు. పేదల నుంచి డబ్బులు దోచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారికి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. వెలుగుమట్లలో ఇంకా అర్హులు ఎవరైనా మిగిలి ఉంటే వారిని కూడా గుర్తించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వెలుగుమట్లలో పేదల సమస్యలను ప్రభుత్వం గంభీరంగా పరిగణించిందన్నారు. కొందరు దుర్మార్గులు ఒక ముఠాగా ఏర్పడి పేదల కష్టార్జిత డబ్బులను దోచుకున్నారని ఆయన విమర్శించారు. అలాంటి వారిని సమాజం తిప్పికొట్టాలని ప్రజలను కోరారు.కోర్టు ఆదేశాల ప్రకారం ఈ భూమి ప్రస్తుతం సీసీఎల్ పరిధిలోకి వచ్చిందని ఆయన వివరించారు. అందుకే అర్హులైన పేదలను గుర్తించి ప్రభుత్వమే నేరుగా ఇళ్లు అందజేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.వెలుగుమట్లలో నిర్మించబోయే కాలనీని ఒక మోడల్ కాలనీగా అభివృద్ధి చేస్తామని తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. పేద పిల్లల విద్య కోసం మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అలాగే కమ్యూనిటీ హాల్, ఇతర సామాజిక సదుపాయాలు కూడా కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కాలనీ అభివృద్ధి ద్వారా పేద కుటుంబాల జీవితాల్లో కొత్త ఆశలు నింపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.మాఫియా గుంపుల కార్యకలాపాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి హెచ్చరించారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

# గ్యాస్ సిలిండర్ పేరుతో సైబర్ మోసాలు

**మొదటిపేజీ తరువాయి**



సజ్జనార్ సోషల్ మీడియా ద్వారా ప్రజలకు కీలక సూచనలు చేశారు. గ్యాస్ సిలిండర్ సరఫరాలో తాత్కాలిక అంతరాయం ఉందనే వార్తలతో ప్రజల్లో కొంత ఆందోళన నెలకొన్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు దీనిని అవకాశంగా మార్చుకుంటున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో గ్యాస్ బుకింగ్ కోసం వెతికే వారిని లక్ష్యంగా చేసుకుని మోసగాళ్లు వల వేస్తున్నారని పేర్కొన్నారు.

సోషల్ మీడియాలో గ్యాస్ సిలిండర్ వెంటనే డెలివరీ చేస్తామని చెప్పే నకిలీ ప్రకటనలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పోలీసులు తెలిపారు. కొందరు "అత్యవసర గ్యాస్ డెలివరీ", "అదనపు సిలిండర్ అందుబాటులో ఉంది", "వెంటనే బుకింగ్ చేస్తే అదే రోజు సరఫరా" వంటి ఆకర్షణీయమైన మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని చెప్పారు.ఈ ప్రకటనలను నమ్మి చాలామంది ముందుగా డబ్బులు చెల్లిస్తున్నారని అధికారులు చెబుతున్నారు. డబ్బులు చెల్లించిన తరువాత మాత్రం గ్యాస్ సిలిండర్ రావడం లేదు. అంతేకాకుండా ఆ ప్రకటనలను పెట్టిన వ్యక్తులు కూడా కనిపించకుండా పోతున్నారు. దీంతో బాధితులు ఆర్థికంగా నష్టపోతున్నారు.

సజ్జనార్ మాట్లాడుతూ ముఖ్యంగా వాట్సాప్ మరియు ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే సందేశాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. కొందరు నకిలీ వెబ్‌సైట్ లింకులను పంపించి వాటిలో వివరాలు నమోదు చేయాలని చెప్పుతున్నారని తెలిపారు. ఈ లింకులను క్లిక్ చేస్తే అవి అసలు గ్యాస్ కంపెనీలకు సంబంధించినవి కాకుండా మోసగాళ్లు తయారు చేసిన నకిలీ వెబ్‌సైట్లు అవుతాయని ఆయన వివరించారు.ఈ నకిలీ వెబ్‌సైట్లలో వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తే ప్రమాదం మరింత పెరుగుతుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అక్కడ పేరు, మొబైల్ నంబర్, బ్యాంక్ వివరాలు వంటి సమాచారం నమోదు చేస్తే అవి నేరగాళ్ల చేతికి వెళ్లే అవకాశం ఉందని చెప్పారు. దీంతో బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బులు కూడా మాయం అయ్యే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు.

గ్యాస్ బుకింగ్ లేదా సిలిండర్ సరఫరా కోసం ఎప్పుడూ అధికారిక మార్గాలను మాత్రమే ఉపయోగించాలని సజ్జనార్ సూచించారు. గ్యాస్ కంపెనీల అధికారిక వెబ్‌సైట్లు లేదా గుర్తింపు పొందిన గ్యాస్ ఏజెన్సీల ద్వారానే బుకింగ్ చేయాలని చెప్పారు. గుర్తుతెలియని వెబ్‌సైట్లు లేదా సోషల్ మీడియా ప్రకటనలను నమ్మకూడదని సూచించారు.ఆన్‌లైన్‌లో చెల్లింపులు చేసే సమయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. తెలియని వ్యక్తులకు బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్ వంటి సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పకూడదని హెచ్చరించారు. ఒకసారి ఈ వివరాలు ఇచ్చినట్లయితే మోసగాళ్లు బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేసే ప్రమాదం ఉందని అన్నారు.

ఆకర్షణీయమైన ఆఫర్లు చూపించి మోసం చేయడం సైబర్ నేరగాళ్ల సాధారణ పద్ధతి అని పోలీసులు చెబుతున్నారు. "తక్కువ ధరకు గ్యాస్", "అదనపు సిలిండర్", "త్వరిత డెలివరీ" వంటి మాటలు వినిపిస్తే వాటిని నమ్మకూడదని సూచిస్తున్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తొందరపడి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఎక్కువగా ఉండటంతో మోసగాళ్లు అదే అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నారని చెప్పారు.ప్రస్తుతం గ్యాస్ సరఫరా విషయంపై అనేక రకాల వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ పరిస్థితిని సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని పోలీసులు తెలిపారు. అందుకే ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ఇలాంటి మోసాలకు ఎవరైనా గురైతే వెంటనే ఫిర్యాదు చేయాలని సజ్జనార్ తెలిపారు. ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 కు కాల్ చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా cybercrime.gov.in వెబ్‌సైట్‌లో కూడా ఫిర్యాదు నమోదు చేయవచ్చని చెప్పారు.సైబర్ నేరాల విషయంలో వేగంగా స్పందిస్తే డబ్బులను తిరిగి పొందే అవకాశాలు పెరుగుతాయని అధికారులు చెబుతున్నారు. అందుకే మోసం జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.

ప్రస్తుతం సైబర్ నేరాలు రోజురోజుకూ కొత్త రూపాలు దాలుస్తున్నాయని పోలీసులు తెలిపారు. ప్రజలు అవగాహన కలిగి ఉంటేనే ఈ మోసాలను నివారించవచ్చని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ మోసాల పద్ధతులు కూడా మారుతున్నాయని అధికారులు పేర్కొన్నారు.అందుకే ప్రజలు ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలని సజ్జనార్ సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియా లేదా మొబైల్ సందేశాల ద్వారా వచ్చే సమాచారం నిజమా కాదా అనే విషయం ముందుగా నిర్ధారించుకోవాలని అన్నారు. అధికారిక వనరుల ద్వారా మాత్రమే సమాచారం తెలుసుకోవాలని సూచించారు.

గ్యాస్ సరఫరా గురించి వస్తున్న వార్తల కారణంగా భయాందోళనలకు గురవ్వకూడదని కూడా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటే సైబర్ మోసాల నుంచి రక్షించుకోవచ్చని తెలిపారు.రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు లేదా సందేశాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మకూడదని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ మరోసారి సూచించారు. ప్రజల్లో అవగాహన పెరిగితేనే సైబర్ నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

# కోడిచెర్ల శివారులో పచ్చిమిర్చి తోటను పరిశీలించిన ఏపీడి భారతి

- **రైతులకు సాగు విధానాలపై అవగాహన**

**నిజామాబాద్, పోతంగల్, మార్చి 11 (డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని కోడిచెర్ల గ్రామ శివారులో ఉన్న పచ్చిమిర్చి తోటను హార్టికల్చర్ విభాగానికి చెందిన ఏపీడి భారతి మేడం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తోటలో సాగుచేస్తున్న పచ్చిమిర్చి పంట పరిస్థితులను సమీక్షించి రైతులతో మాట్లాడారు. పంటకు వైరస్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాడుతున్న మందులు, సాగు విధానాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త సాయి చరణ్, హార్టికల్చర్ అధికారి వహీద్ కూడా పాల్గొని రైతులకు పచ్చిమిర్చి సాగులో పాటించాల్సిన శాస్త్రీయ విధానాలపై అవగాహన కల్పించారు.ఈ తోట యజమాని వర్ని శంకర్ గత కొన్ని సంవత్సరాలుగా పచ్చిమిర్చి సాగు చేస్తూ లాభదాయకంగా సాగు చేస్తున్నారని అధికారులు తెలిపారు. ఆయన అనుభవాలను రైతులతో పంచుకుంటూ మిర్చి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రైతులకు పచ్చిమిర్చి సాగుపై ప్రత్యేక అవగాహన సదస్సు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా కోడిచెర్ల సర్పంచ్ కవిత ఇరువంత్, మాజీ సర్పంచ్ వర్ని శంకర్, కోడిచెర్ల కాంగ్రెస్ అధ్యక్షుడు మేత్రి నాగేష్, నాగేష్



హంగర్గా, ఇరుగొండ తదితరులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో హాజరై పచ్చిమిర్చి సాగు విధానాలపై అవగాహన పొందారు.







# గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణం.

**హైదరాబాద్ (డిడి9వార్త ):**

తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.లోక్‌భవన్‌లోహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురుమంత్రులు,ఎమ్మెల్యేలు,ఇతర నాయకులు పాల్గొన్నారు



# వడదెబ్బతో మరణిస్తే 4 లక్షల పరిహారం.

**బజార్హత్నూర్, మార్చి 11(డిడి 9వార్త ):-**

వడదెబ్బతో మరణించిన వారి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 4 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. హీట్వేవ్,సన్ స్ట్రోక్లను వడదెబ్బను స్టేట్ స్పెసిఫిక్ డిజాస్టర్గా పేర్కొంది. ఎవరైనా వ్యక్తులు వడదెబ్బకు చనిపోయారని అనుమానం వస్తే తప్పనిసరిగా పోస్ట్ మార్టం చేయించాలి. మరణ ధ్రువీకరణ పత్రం, పోస్ట్ మార్టం రిపోర్టుతో దరఖాస్తు చేస్తే అధికారులు పరిశీలిస్తారు. అనంతరం నష్ట పరిహారంను చెల్లిస్తారు.






# CDF నిదుల నుండి 10లక్షలు ఇస్తాను అని హామీ ఇచ్చినా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మార్చ్ 11 (డి డి 9):-**

ఈరోజు బోథ్ పట్టణ శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయం పురాతన దేవాలయం నూతన ఆలయం నిర్మాణం కొరకై జెసిబి సహాయంతో తొలగిస్తున్న సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే. ఆలయాన్ని సందర్శించి బోథ్ పట్టణ పద్మశాలి సంఘ భవనానికి 10 లక్షల రూపాయలు సిడిఎఫ్ నిధులనుండి మంజూరు ఇస్తానని పద్మశాలి సంఘం నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది.





# బోథ్ నియోజకవర్గ కిడ్నీ బాధితుల కొరకు రూ. 50 లక్షలతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు

- **బోథ్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**
- **రోగులను పలకరించి - ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని**

ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మార్చ్ 11(డి డి 9) బోథ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా మంజూరు అయిన డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కొరకు రూమ్‌లను పరిశీలించిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ . ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పలకరించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ .మాట్లాడుతూ... నియోజకవర్గంలోని కిడ్నీ బాధితులకు సౌకర్యార్థం బోథ్ లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో గల రోగులతో మాట్లాడి నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రూ. 50 లక్షలతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని కిడ్నీ బాధితులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. త్వరలోనే CHC భవనం కూడా అందుబాటులోకి వస్తుందని ఎవరు కూడా పట్టణాలకు వెళ్లే పరిస్థితి రాదని తెలిపారు. కార్యక్రమంలో మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు స్వామి,బోథ్ పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్, డా,, రవీంద్ర ప్రసాద్, శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ లు ,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి మార్కులు వస్తాయి



**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మార్చ్ 11(డి డి 9)**

బోథ్ మండల కేంద్రంలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ లో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ , కెరీర్ గైడెన్స్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మోటివేషనల్, కెరీర్ గైడెన్స్ నిపుణులు అల్లం సాయి కృష్ణ, రమణ గౌడ్ గౌడిసెల లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 వ తరగతి పరీక్షలు సమీపించిన నేపథ్యంలో విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావద్దని ప్రశాంతంగా ఉంటూ పరీక్షలకు హాజరు కావాలని తెలిపారు. పరీక్షల సమయంలో ప్రణాళిక బద్దంగా చదివితే మంచి మార్కులు వస్తాయని తెలిపారు. ప్రతి సబ్జెక్ట్ ను బట్టి పట్టకుండా క్షుణ్ణంగా అర్థం చేసుకుంటూ చదవాలని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకుంటూ అత్యధిక మార్కులు సాధించి వారిని గర్వ పడేలా చేయాలని కోరారు. చదువుతున్న సమయంలో పాటించాల్సిన సూత్రాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరీక్షలు అయ్యే వరకు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. పదో తరగతి తర్వాత ఇంటర్మీడియట్లో తీసుకోవాల్సిన కోర్సులు వాటికి భవిష్యత్ లో ప్రైవేట్ , ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బద్దం పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపాల్ శైలజ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోటగిరి జడ్పిహెచ్ఎస్ స్కూల్లో "షి టీం"అవగాహన కార్యక్రమం

**నిజామాబాద్ కోటగిరి మార్చ్ 11(డిడి9వార్త)**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలోని జడ్పిహెచ్ఎస్ స్కూల్లో షీ టీం అవగాహన కార్యక్రమం ఎస్సై సునీల్ గారు నిర్వహించడం జరిగింది. ఎస్సై సునీల్ మాట్లాడుతూ తెలంగాణ పోలీసుల నేతృత్వంలోని షీ టీమ్ అవగాహన కార్యక్రమాలు, పాఠశాలలు, కళాశాలలు మరియు బహిరంగ ప్రదేశాలలో సెమినార్ల ద్వారా మహిళల భద్రత, వేధింపులు, ఈవ్‌టీజింగ్ మరియు బాల్య వివాహాలను అరికట్టడంపై దృష్టి సారించడంపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు వారు హాక్ఐ యాప్, వాట్సాప్ (9490616555) మరియు డయల్ 100 వంటి రిపోర్టింగ్ సాధనాలను ప్రోత్సహించాలి.. ఈ సెషన్‌లు సైబర్ నేరాలు, పిల్లలపై వేధింపులు, వెంటాడటం మరియు గృహ వేధింపులను గుర్తించడం మరియు ఎదుర్కోవడంపై పాల్గొనేవారికి అవగాహన కల్పిస్తారు. విద్యార్థులు, ఉద్యోగ మహిళలు మరియు సాధారణ ప్రజల కోసం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.బాధితులకు సహాయం అందించే" భరోసా " కేంద్రాల గురించి సమాచారం ఇచ్చారు. ఈ ఈ కార్యక్రమంలో ఎస్సై సునీల్ పోలీస్ సిబ్బంది జడ్పిహెచ్ఎస్ స్కూల్ యాజమాన్యం విద్యార్థి విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




# మైనార్టీ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

**నిజామాబాద్ కోటగిరి మార్చ్ (డిడి9వార్త)**

నిజామాబాద్ జిల్లా కోటగిరి లో లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి ఆధర్వంలో బుధవారం బోధన్ లైన్స్ క్లబ్ చేయూతతో కోటగిరి పాలిటెక్నికల్ కళాశాల, మైనార్టీ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు, 430 మందికి కంటి పరీక్షలను వైద్యులు అజయ్, వైద్యుల సతీష్, నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, మైనార్టీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఖ్వాలిక్ , జిల్లా మైనారిటీ పాఠశాలల కోఆర్డినేటర్ ప్రవీణ్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, సెక్రటరీ సాయి శ్రీనివాస్, సభ్యులు అనిల్ కుమార్, హనుమంతరావు , క్యాంపు కోఆర్డినేటర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు



# దోమలేడ్గి లో పశువులకు ఉచిత టీకాలు పంపిణీ

**నిజామాబాద్ పోతంగల్ మార్చ్ 11(డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం దోమలేడ్గి గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పశు వైద్య పశు సంవర్ధక కోటగిరి శాఖ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ శ్రీమతి శ్రీదేవి అధ్యక్షతన గ్రామంలో పశువులకు గాలి కుంట వ్యాధి నిరోధక ఉచిత టీకాలను పంపిణీ చేశారు.ఆవు,గేదె జాతి 3 నెలల పై బడిన పశువులకు 102 అవు గేదెలను ఉచిత టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి శ్రీదేవి, ఉప సర్పంచ్ భీంరావ్, పశువైద్యులు Dr సురేష్ కుమార్,సిబ్బంది సుధీర్ గౌడ్,అటెండర్లు భూమేష్,భాస్కర్,సతీష్ గోపాలమిత్ర తుకారాం,పశు మిత్ర రాజేశ్,నాయకులు,పశు పెంపకం యజమానులు పాల్గొన్నారు.





## అంగర్గ వద్ద బైక్ ప్రమాదం – వ్యక్తికి తీవ్ర గాయాలు, 108 సిబ్బంది సమయస్ఫూర్తితో ఆస్పత్రికి తరలింపు

**పోతంగల్, మార్చి 11 (డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం అంగర్గ గ్రామ సమీపంలో బుధవారం జరిగిన బైక్ ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వి. గంగాధర్ (35) అనే వ్యక్తి బైక్ నడుపుతూ ప్రమాదానికి గురైనట్లు స్థానికులు తెలిపారు.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ టెక్నీషియన్ కె. నారాయణ, పైలట్ వినోద్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. తీవ్ర రక్తస్రావం అవుతున్న గంగాధర్‌ను అంబులెన్స్‌లోకి తరలించి ప్రథమ చికిత్స అందిస్తూ రక్తస్రావాన్ని నియంత్రిస్తూ బోధన్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అయితే గంగాధర్‌కు తలకు బలమైన గాయం కావడంతో పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు గుర్తించారు. దీంతో బోధన్ ఏరియా ఆస్పత్రి నుంచి మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.స్థానికులు 108 సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించి గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించినందుకు అభినందించారు.





## సీడ్ ఫామ్ భూముల అక్రమ ఆక్రమణపై బొప్పస్పల్లి గ్రామంలో అధికారుల పరిశీలన

**బాన్సువాడ, మార్చి 11(డిడి9 వార్త):**

సీడ్ ఫామ్ భూములపై జరుగుతున్న అక్రమ ఆక్రమణల నేపథ్యంలో బుధవారం బాన్సువాడ సబ్ కలెక్టర్, నస్రుల్లాబాద్ తహశీల్దార్‌తో పాటు అటవీ మరియు నీటిపారుదల శాఖ అధికారులు బొప్పస్పల్లి గ్రామాన్ని సందర్శించారు .ఈ సందర్భంగా అధికారులు గ్రామ పరిసర ప్రాంతాల్లో ఉన్న సీడ్ ఫామ్ భూముల పరిస్థితిని పరిశీలించి, ఆక్రమణలపై వివరాలు సేకరించారు. రేపటి నుండి సీడ్ ఫామ్ భూముల సర్వే చేపట్టనున్నట్లు గ్రామస్తులకు తెలియజేశారు. సర్వే కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు గ్రామస్తులు సహకరించాలని అధికారులు కోరారు. అధికారులు తీసుకునే చర్యలకు గ్రామ ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా సూచించారు.



## పెద్ద చెరువు కింద రైతులకు సాగునీరు

- **ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి రైతుల కృతజ్ఞతలు**

**బీర్కూర్, మర్చి 11(డిడి9 వార్త):**

పెద్ద చెరువు పారకం కింద ఉన్న రైతులకు పంటలకు అవసరమైన సాగునీరు అందక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో రైతులు రెండు రోజుల క్రితం స్థానిక యువనాయకులు మియాపురం శశికాంత్ ను సంప్రదించారు.ఈ విషయాన్ని వెంటనే శశికాంత్ బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి తెలియజేయగా, ఆయన సంబంధిత ఏఈ అధికారులతో మాట్లాడి రైతుల పొలాలకు నీరు విడుదల చేయాలని ఆదేశించారు.ఎమ్మెల్యే సూచనల మేరకు అధికారులు చర్యలు తీసుకొని పెద్ద చెరువు నుంచి రైతుల పొలాలకు సాగునీటిని పంపిణీ చేశారు. దీంతో పంటలకు నీరు అందడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పెద్ద చెరువు కింద సాగు చేస్తున్న రైతులు తమ సమస్యను వెంటనే పరిష్కరించి నీరు అందేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## చదరంగంతోనే మేధో వికాసం.. సాలూరలో చెస్ బోర్డుల పంపిణీ




**బోధన్, నిజామాబాద్ జిల్లా 11 మార్చి(డీడీ9 వార్త) :**

విద్యార్థుల్లో ఏకాగ్రతను పెంచి, విశ్లేషణాత్మక ఆలోచనలను పెంపొందించడమే లక్ష్యంగా సాలూరలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా చెస్ బోర్డుల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. మాజీ పార్లమెంటు సభ్యులు ఆత్మచరణ్‌రెడ్డి, కాకతీయ శాండ్‌బాక్స్ అసోసియేషన్ మరియు చెస్ నెట్‌వర్క్ సంయుక్త ఆధ్వర్యంలో సాలూర మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఈ క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు కిరణ్, హన్మాండ్లు మాట్లాడుతూ.. మండల పరిధిలోని సుమారు 1260 మంది విద్యార్థుల కోసం 65 చెస్ బోర్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చదరంగంలో వేసే ఎత్తుకు పైఎత్తులు కేవలం ఆటకే పరిమితం కాకుండా, విద్యార్థులు తమ నిజ జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ధైర్యంగా అధిగమించేందుకు దోహదపడతాయని వారు ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజీవ్ మంజూష మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే చెస్ పట్ల ఆసక్తి పెంచుకోవడం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ మనో నిబ్బరం మరియు గౌరవభావం పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మేధోపరంగా ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, సంగీతరావు, గంధం సాయిలు, రాజ్‌కుమార్, అరుణ్‌కుమార్, విఠల్‌కాంబ్లే, సుధారాణి, శోభారాణి, లక్ష్మి, విజయలక్ష్మి, స్వామి కాముని, లింబగిరి జ్యోత్స్న, స్వర్ణ, రాజరత్నం, అశోక్, శ్రీనివాస్, పద్మావతి, సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.









## దుర్కి, నాచుపల్లి గురుకులాలను తనిఖీ చేసిన బాన్సువాడ సబ్ కలెక్టర్

**నస్రుల్లాబాద్, మార్చి 11(డిడి9 వార్త):**

బుధవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మరియు నస్రుల్లాబాద్ తహశీల్దార్ కలిసి తెలంగాణ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్ దుర్కి మరియు మినీ గురుకులం నాచుపల్లిని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న వసతి, భోజన సదుపాయాలు, తరగతుల నిర్వహణ, పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి వసతి, ఆహార సదుపాయాలు కల్పించడం అత్యంత ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని నిర్వాహకులకు సూచించారు.






## బరంగ్ ఏడ్గిలో జర్నలిస్ట్ గాజుల పండరికి ఘన సన్మానం

**బీర్కూర్, మార్చి 11(డిడి9 వార్త):**

బీర్కూర్ మండలంలోని బరంగ్ ఏడ్గి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గాజుల పండరి మండల ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యదర్శిగా ఎన్నిక కావడంతో బుధవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గోండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పాత్రికేయులు సమాజ సేవ కోసం పనిచేసే వారని అన్నారు. ప్రజలు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ మంచి పేరు సంపాదించాలని, జర్నలిస్ట్ గాజుల పండరి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాదేపురం గంగారాం, ఏఎంసీ డైరెక్టర్ గోండ్ల రాజు, నాయకులు పసుపుల రమేష్, కుమ్మరి గంగారాం, ఇందూర్ గజేందర్, నాగుగొండ, బోయి లాలయ్య, హొక్నారి అశోక్, నీరడి రాములు, శావులం శంకర్, బోయి సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## ఎత్తొండ క్యాంప్ లో అంతర్జాజాతీయ మహిళా దినోత్సవం

**నిజామాబాద్ కోటగిరి మార్చు 11 (డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలోని ఎత్తొండ క్యాంప్ సర్పంచ్ గైని వీరమణి సమాజ అభివృద్ధిలో మహిళలు ముందుండాలని ఎత్తొండ క్యాంప్ సర్పంచ్ గైని వీరమణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక గ్రామ సర్పంచ్ వీరమణి ఆధ్వర్యంలో మహిళలకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెల్త్, ఐసిడిఎస్ శాఖలతో పాటు వివిధ శాఖల మహిళ ఉద్యోగులకు, మహిళా సమాఖ్య సంఘం మహిళలకు, మహిళా సిబ్బందికి శాలువా కప్పి పూలఅభివృద్ధికి చదువు ముఖ్యమన్నారు. ప్రస్తుత సమాజంలో పోటీ పెరిగిందని, అన్ని రంగాల్లోను రాణించేందుకు ప్రయత్నించాలని తెలిపారు. మహిళలల్లో అక్షరాస్యత పెరిగినప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ వెంకటరమణ, హెల్త్ సూపర్ వైజర్ సావిత్రి, మాజీ ఉప సర్పంచ్ సుజాత, అర్జున్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి ఉమాకాంత్, రాజేశ్వరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.. మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు





## క్షయ వ్యాధిగ్రస్తులకు అండగా నిలవాలి : సర్పంచ్ ఎస్.లావణ్య



**బోధన్, నిజామాబాద్ జిల్లా 11 మార్చి(డీడీ9 వార్త) :**

క్షయ వ్యాధి రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బాధితులు మనోధైర్యంతో వ్యాధిని ఎదుర్కోవాలని సాలూర సర్పంచ్ ఎస్.లావణ్య పిలుపునిచ్చారు. బుధవారం సాలూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మండల పరిధిలో దత్తత తీసుకున్న టి.బి. బాధితులకు పోషకాహార కిట్ల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాధితులకు కిట్లను పంపిణీ చేసి వారిలో భరోసా నింపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. క్షయ వ్యాధిగ్రస్తులు ప్రభుత్వం అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేవలం మందులు వాడటమే కాకుండా, శరీరానికి తగిన రోగ నిరోధక శక్తిని ఇచ్చే పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారానే వ్యాధి నుంచి త్వరగా కోలుకోవడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. బాధితులను దత్తత తీసుకుని వారికి అండగా నిలుస్తున్న దాతలను ఆమె ఈ సందర్భంగా అభినందించారు. ప్రజ్ఞశ్రీ హైస్కూల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ.. సమాజంలో టి.బి. బాధితుల పట్ల వివక్ష చూపకుండా వారిని చేరదీసి ఆరోగ్యవంతులుగా మార్చాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సామాజిక దృక్పథంతో బాధితులకు ఇలాంటి కిట్లు అందించడం వల్ల వారు మరింత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సాయికుమారి, బోధన్ డివిజన్ టిబి సూపర్వైజర్ స్టాఫ్ నర్స్ రోజా, ఫార్మసిస్ట్ రమణ, ల్యాబ్ టెక్నీషియన్ రాజశేఖర్, ఆశ వర్కర్ నాగలత తదితరులు పాల్గొన్నారు.



# సుదర్శన హవనంతో సర్వ రక్ష

- భక్తజన సంద్రమైన ఇందూరు తిరుమల
- వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**నిజామాబాద్ జిల్లా 11 మార్చి(డీడీ9 వార్త) :**





ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు ఉదయం నిర్వహించిన సర్వ రక్షా కర సుదర్శన నరసింహ హవన కార్యక్రమం భక్తుల ఆధ్యాత్మిక చింతనను పెంపొందించింది. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ దేవనాథ జీయర్ స్వామి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. ఆయన మాట్లాడుతూ, "సర్వ రక్షా కర సుదర్శన నరసింహ హోమం ఆరోగ్య, సంపద, సద్బుద్ధులను ప్రసాదిస్తుంది. బ్రహ్మోత్సవాల్లో చేసే హోమాలకు ప్రత్యేకమైన శక్తి ఉంటుంది. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం ఈ హోమం అత్యంత శ్రేష్టమైనదని వివరించారు. మహావిష్ణువు సకల చరాచర సృష్టిలో వ్యాపించి ఉన్నప్పటికీ, అజ్ఞానం కారణంగా మనం ఆ పరమాత్మను దర్శించుకోలేకపోతున్నామని స్వామి వారు పేర్కొన్నారు. కోటి సూర్యప్రభలతో ప్రకాశించే సుదర్శన భగవానుడి అనుగ్రహం లభిస్తేనే, మనలో ఉన్న మరియు ప్రతి వస్తువులో ఉన్న భగవంతుడిని దర్శించుకునే జ్ఞానం కలుగుతుందని ఆయన వివరించారు. అటువంటి జ్ఞానోదయాన్ని ప్రసాదించే సుదర్శన భగవానుడిని ఆరాధించడానికి సర్వ రక్షా కర సుదర్శన నరసింహ హవనం ఉత్తమ మార్గమని తెలిపారు. వైభవంగా బ్రహ్మోత్సవాలు: ఈ బ్రహ్మోత్సవాలు శ్రీ శ్రీ శ్రీ దేవనాథ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. యజ్ఞాచార్యులు లక్ష్మణస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు రోహిత్ కుమార్ చార్యులు, సంపత్ కుమార్ ఆచార్యులు హోమ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో సినీ దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్, ప్రముఖ ఛాయాగ్రహకులు విజయ చక్రవర్తి, సినీ నిర్మాతలు కృష్ణ సత్యనారాయణ రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు, ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ రెడ్డి దంపతులు, ప్రధాన ధర్మకర్త నరసింహారెడ్డి దంపతులు, విజయసింహారెడ్డి దంపతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి

**నిజామాబాద్ జిల్లా 11 మార్చి(డీడీ9 వార్త) :**



నిజామాబాద్ నగరంలోని 8వ డివిజన్ పరిధిలో అనుమతులు లేకుండా, మంజూరైన ప్లాన్‌కు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం 8వ డివిజన్ కార్పొరేటర్ మఠం పవన్ కుమార్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం2019 మరియు టీఎస్‌బీపాస్ చట్టం2020 నిబంధనలను కొందరు బిల్డర్లు, వ్యక్తులు పట్టించుకోకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి అక్రమ నిర్మాణాలు ప్రజా భద్రతకు ప్రమాదకరంగా మారడమే కాకుండా, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మరియు పట్టణ ప్రణాళికకు తీవ్ర ఆటంకంగా పరిణమిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని, వార్డులో జరుగుతున్న అన్ని నిర్మాణాలపై తక్షణమే సమగ్ర తనిఖీలు చేపట్టాలని అనుమతులు లేని నిర్మాణాలకు స్టాప్ వర్క్ నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ అధికారులను ఆయన కోరారు. చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న నిర్మాణాలను సీజ్ చేయడమే కాకుండా అవసరమైతే కూల్చివేత చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో ఇటువంటి ఉల్లంఘనలు పునరావృతం కాకుండా క్షేత్ర స్థాయిలో కఠిన పర్యవేక్షణ ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, వార్డు ప్రజల ప్రయోజనాలను కాపాడటంతో పాటు చట్టబద్ధమైన అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కార్పొరేటర్ మఠం పవన్ కుమార్ స్పష్టం చేశారు.

## ప్రకృతి వైపరీత్యాలపై ఆపద మిత్రులకు మెలకువలు

**నిజామాబాద్ జిల్లా 11 మార్చి(డీడీ9 వార్త) :**

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించడంలో ఆపద మిత్ర వాలంటీర్ల పాత్ర ఎంతో కీలకమని, వారు అప్రమత్తంగా ఉండి బాధితులకు అండగా నిలవాలని జిల్లా అధికార యంత్రాంగం పేర్కొంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక న్యాక్ భవనంలో బుధవారం ఆపద మిత్ర వాలంటీర్ల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో అగ్నిమాపక, నీటి పారుదల, మత్స్యశాఖ, వైద్యారోగ్య శాఖల అధికారులు పాల్గొన్నారు. విపత్తులు సంభవించిన సమయాల్లో వాలంటీర్లు ఏ విధంగా స్పందించాలి? బాధితులకు ఎలాంటి ప్రథమ చికిత్స, సహాయక చర్యలు చేపట్టాలి? అనే అంశాలపై నిపుణులు శిక్షణ ఇచ్చారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వాలంటీర్లకు అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, గుర్తింపు కార్డులు విపత్తు నిర్వహణకు సంబంధించిన హ్యాండ్‌బుక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విపత్తుల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాస్‌రావు, అగ్నిమాపక శాఖ అధికారి పరమేశ్వర్, మత్స్యశాఖ ఏడీ ఆంజనేయస్వామి తదితరులు పాల్గొన్నారు.




## కల్దుర్కిలో చెట్ల నరికివేతపై గ్రామస్తుల ఆగ్రహం



**బోధన్, నిజామాబాద్ జిల్లా 11 మార్చి(డీడీ9 వార్త) :**

బోధన్ మండలం కల్దుర్కి గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న వృక్షాలను నరికివేయడం పట్ల గ్రామస్తులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నాళ్లుగానో పంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు నీడనిస్తూ, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించిన చెట్లను హరించడంపై స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఈ ఘటనపై గ్రామానికి చెందిన యువత తక్షణమే స్పందించి, ఫారెస్ట్ రేంజ్ అధికారికి ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆరోపిస్తున్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి కూడా పర్యావరణ పరిరక్షణ పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యాలయం ముందున్న చెట్లు గ్రామస్తులకు ఎంతో మేలు చేసేవని ఇప్పుడు వాటిని తొలగించడంతో ప్రజలకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం కరువైందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, సంబంధిత అటవీ శాఖ అధికారులు స్పందించి జరిగిన తప్పుపై విచారణ జరపాలని, మిగిలి ఉన్న చెట్ల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అభివృద్ధి బాటలో పోచారం.. రూ. 6 లక్షలతో నూతన పనులు

**బోధన్, నిజామాబాద్ జిల్లా 11 మార్చి(డీడీ9 వార్త) :**

ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా బుధవారం గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి స్థానిక సర్పంచ్ నీరడి జ్యోతి రవి కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి సుమారు రూ.3 లక్షలతో ఈ గ్రావెల్ రోడ్డును నిర్మిస్తున్నామని తెలిపారు. దీనితో పాటు గ్రామంలో మరో రూ.3 లక్షల వ్యయంతో సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులు కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, ప్రజల సౌకర్యార్థం ఈ పనులు చేపడుతున్నామని ఆమె పేర్కొన్నారు. ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. బోధన్ నియోజకవర్గంలో మారుమూల గ్రామాలను సైతం అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. పోచారం గ్రామ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులకు సహకరించిన ఎమ్మెల్యేకు సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కు పూజిత, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బాజనుల గంగారాం, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చిట్టిబాబు, నాయకులు సుంకరి సుదర్శన్, కట్ట లక్ష్మయ్య, గోవింద్ రెడ్డి, కూన విజయ్, కొమురయ్య, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాద బాధితుడికి తుది వీడ్కోలు

- అంత్యక్రియల్లో పాల్గొని సంతాపం తెలిపిన మానాల మోహన్ రెడ్డి

**నిజామాబాద్ జిల్లా 11 మార్చి(డీడీ9 వార్త) :**



గత కొంతకాలంగా మృత్యువుతో పోరాడిన భీమ్‌గల్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీరామ్ రవి మంగళవారం కన్నుమూశారు. బెజ్జోరా గ్రామానికి చెందిన రవి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎనిమిది నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో రవి తలకు తీవ్ర గాయాలయ్యాయి. అప్పటి నుంచి ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో కోలుకునే ప్రయత్నం చేశారు. కొద్దిరోజులుగా పరిస్థితి మెరుగుపడుతుందని ఆశించిన తరుణంలో హఠాత్తుగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తడంతో ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. రవి మృతి సమాచారం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి స్వగ్రామానికి చేరుకున్నారు. రవి పార్థివదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువత, సన్నిహితులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని రవికి కన్నీటి వీడ్కోలు పలికారు. చురుకైన యువ నాయకుడిని కోల్పోవడం పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



## పాలనలో మెళకువలు.. ప్రజాప్రతినిధులకు నేడు శిక్షణ

**నిజామాబాద్ జిల్లా 11 మార్చి(డీడీ9 వార్త) :**



ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా నూతనంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు పరిపాలనా మెళకువలపై అవగాహన కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజాప్రతినిధులకు బాధ్యతలపై దిశానిర్దేశం చేయడమే లక్ష్యంగా గురువారం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాలకు వేర్వేరు వేదికలను కేటాయించారు. అమృత గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సర్పంచులకు శిక్షణ కొనసాగుతుంది. భూమారెడ్డి కన్వెన్షన్ హాల్‌లో నిజామాబాద్ నగర పాలక సంస్థ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ చైర్‌పర్సన్లు, వైస్ చైర్మన్లు మరియు కౌన్సిలర్లకు పరిపాలనా అంశాలపై దిశానిర్దేశం చేస్తారు. ప్రజాప్రతినిధులందరూ బాధ్యతాయుతంగా ఈ శిక్షణకు హాజరై, పరిపాలనలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాలని కోరారు.

## బకాయి వేతనాలు చెల్లించాలి : సర్పంచ్‌కు కార్మికుల వినతి

**బోధన్, నిజామాబాద్ జిల్లా 11 మార్చి(డీడీ9 వార్త) :**

తమకు రావాల్సిన బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఎడపల్లి గ్రామ పంచాయతీ కార్మికులు బుధవారం సర్పంచ్‌కు వినతి పత్రం సమర్పించారు. నెలల తరబడి వేతనాలు అందక కుటుంబ పోషణ భారంగా మారిందని, అప్పుల పాలవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ జె.పద్మ మాట్లాడుతూ.. నిత్యం ప్రజాసేవలో ఉంటూ, పారిశుద్ధ్య బాధ్యతలు నిర్వర్తిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆర్.మహేష్, కార్మికులు లక్ష్మి, మల్లమ్మ, సులోచన, భూదేవి, రాధ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## మత మనోభావాలపై ఉపాధ్యాయురాలి వ్యాఖ్యలు

- **పాఠశాల ఎదుట భజనలతో నిరసన తెలిపిన హనుమాన్ భక్తులు**
- **విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతి**
- **మంగళ్‌పహాడ్‌లో ఉద్రిక్తత, శాంతింపజేసిన పోలీసులు**

**బోధన్, నిజామాబాద్ జిల్లా 11 మార్చి(డీడీ9 వార్త) :**

విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించాల్సిన ఉపాధ్యాయురాలే మత పరమైన మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించడం ఎడపల్లి మండలంలోని మంగళ్‌పహాడ్ గ్రామంలో తీవ్ర వివాదాస్పదమైంది. హనుమాన్ మాల ధరించిన విద్యార్థిని కించపరిచిన ఘటనపై ఆగ్రహించిన భక్తులు, గ్రామస్తులు బుధవారం పాఠశాల ఎదుట నిరసన చేపట్టారు. మంగళ్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఒక విద్యార్థి హనుమాన్ మాల ధరించి తరగతికి హాజరయ్యాడు. ఈ క్రమంలో సదరు ఉపాధ్యాయురాలు విద్యార్థిని ఉద్దేశించి అభ్యంతరకరమైన, కించపరిచేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ విషయం మంగళవారం జరిగినప్పటికీ బుధవారం ఉదయం గ్రామంలో తెలియడంతో ఉద్రిక్తత నెలకొంది. ఉపాధ్యాయురాలి వైఖరికి నిరసనగా గ్రామస్తులు, హనుమాన్ స్వాములు పాఠశాల గేటు వద్ద భజనలు చేస్తూ ఆందోళన చేపట్టారు. విద్యార్థుల విశ్వాసాలను గౌరవించని సదరు ఉపాధ్యాయురాలిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గ్రామస్తులు, యువకులు, భాజపా నాయకులు గంటపాటు రహదారిపై బైఠాయించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న ఎడపల్లి ఎస్సై ముత్యాల రమా వెంటనే తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులను సముదాయించి, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతింపజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి గాలప్పతో గ్రామస్తులు వాదోపవాదాలకు దిగారు. ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు అందజేయగా పూర్తిస్థాయి విచారణ జరుపుతామని అధికారులు హామీ ఇచ్చారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఉపాధ్యాయురాలు బుధవారం పాఠశాలకు హాజరుకాలేదని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేపూర్ వీణ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ బట్టు బాబయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుంట శ్రీనివాస్, పలువురు గ్రామ పెద్దలు, హనుమన్ భక్తులు పాల్గొన్నారు.





## బాధితులకు న్యాయం జరగాలంటే ఇంత బాధను అనుభవించాలా?

**హైదరాబాద్, మార్చి 11(డిడి9వార్త ):-**

కుమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ బాధితుల సమస్య డాక్టర్ విశారదన్ మహారాజ్ పోరాటం తో యావత్ రాష్ట్రాన్ని కదిలించింది. బాధితుల్లో అత్యధికులు బీసీలే. కానీ, ఈ పోరాటం లో అధికంగా బాధింప బడింది ఒక మాదిగ బిడ్డ డాక్టర్ విశారదన్ మహారాజ్ వ్యక్తిగత సహాయకుడు ప్రవీణ్. తేది 10032026 ఉదయం సుమారు 5:40 ని.ల సమయం లో విశారదన్ మహారాజ్ గారిని అరెస్ట్ చేయడానికి పోలీసు బలగం ధర్నా శిబిరానికి చేరి. ఆయన్ని సంకలు పట్టుకుని ఎత్తుకుని వెళ్ళే క్రమం లో ప్రవీణ్ అక్కడే ఉన్నడు.

**ప్రవీణ్ మాటల్లో...**

సార్ (విశారదన్ మహారాజ్) ని తీసుకెళ్లడానికి పోలీసులు భారీగా వచ్చారు. వారిని గమనించి నేను సార్ దగ్గరే ఉన్న. పోలీసులు పూర్తి స్థాయిలో ఒకరకమైన పగ తో వచ్చినట్టు అనిపించింది నాకు. వారు వస్తూ వస్తూనే సార్ పైన విరుచుకుపడ్డారు. నేను పక్కనే ఉన్న. నన్ను వాళ్ళు...

అరేయ్ ఎవడ్రా నువ్వు?

నేను: సార్, నేను విశారదన్ సార్ పి ఎ ని.

పోలీసులు: ల*కొడుకుల్లారా, ఎక్కడినుండి వచ్చింద్రు రా మీరు? ఖమ్మం ల మీరు ధర్నా చేసాడు ఏందిరా? ధర్నా కు గంట టైమ్ అడిగి, మూడు గంటలు, నాలుగు గంటలు ధర్నా చేస్తారా?

(ఇక మాటలు లేవు)

పోలీసులు ప్రవీణ్ పైన విరుచుకు పడ్డారు. ఒకవైపు విశారదన్ సార్ ని ఈడ్చుకెలుతూ... ప్రవీణ్ ని కాళ్లపై, చేతులపై తన్నడం, తొక్కడం. విపరీతమైన బూతులు తిట్టడం. సుమారు నాలుగు గంటలు ధర్నాలో ఉన్న ప్రవీణ్ నిచ్చేస్తుడై అసలు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిథిలో ఉన్నడు. పోలీసులు తనను ఎందుకు తన్నుతున్నారో, ఎందుకు చెప్పుకోలేని భాషలో తిడుతున్నారో తెలీదు. వాళ్ళు నోరు తెరిస్తే... లం** కొడకా అనే మాటకు తగ్గట్లేదు. చెంపల మీద, ఛాతి పైన,పాదాల మీద, కాళ్ల మీద.....చివరికి హాస్పిటల్ లో చెక్ అప్ చేసి స్కాన్ చేస్తే... తొడలు, కాళ్ళ మీద నరాలు చిట్లి పోయాయి...సిమెంట్ పట్టి వెయ్యాలి అని రిపోర్ట్. బాధితులకు న్యాయం జరగాలి అంటే యుద్ధం జరగాలి కానీ, బాధితుని పక్షాన నిలబడ్డవాని ప్రాణాలు పోవద్దు. ప్రవీణ్ దాదాపు పునర్జన్మే ఎత్తాడు... పోలీసుల బూట్ల పుణ్యమా అని ఆ నవకువకుడు గాయాలపాలయ్యాడు. కానీ, ఎంతో భవిష్యత్తున్న ప్రవీణ్ ప్రాణాలు కోల్పోలేదు. అదొక్కటే సంతోషించతగ్గ విషయం. పోలీసులు వ్యవహరించిన తీరు... అమానవీయం, సిగ్గుచేటు, దయ, కరుణ, జాలి, మానవత్వం ఏమీ లేని జంతు స్వాభావిక చర్య. దీన్ని బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ రాజ్యాధికార సాధన



జేఏసీ తీవ్రంగా ఖండిస్తుంది. ఇక ముందు తెలంగాణలో మరో ప్రవీణ్ ఎవరూ కాకూడదు.... గమనిక :భూదాన బాధితుల లో చివరి వ్యక్తి వరకు న్యాయం చేకూరే వరకు, ప్రవీణ్ లాంటి పోరాట యోధుడు అడుగడుగునా పోరాడుతూనే ఉంటాడు.

## హంస వాహనంపై భక్తకోటికి దర్శనమిచ్చిన శ్రీవారు





- **తరలివచ్చిన సినీ ప్రముఖులు**

**నిజామాబాద్ జిల్లా 11 మార్చి(డీడీ9 వార్త) :**

ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరుస్తున్నాయి. శ్రీ శ్రీ శ్రీ దేవనాథ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం స్వామివారు హంస వాహనంపై వేంచేసి భక్తులకు కనువిందు చేశారు. ఉత్సవాల్లో భాగంగా యజ్ఞాచార్యులు లక్ష్మణస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు రోహిత్ కుమార్ చార్యులు, సంపత్ కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో హోమ కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హంస వాహనంపై వేంచేసిన స్వామివారిని దర్శించుకుంటే మోక్షం సిద్ధిస్తుందని మన శాస్త్రాలు చెబుతున్నాయి. తెలిసి తెలియక చేసిన దోషాలను క్షమించి, భక్తులకు జ్ఞానాన్ని, మోక్షాన్ని ప్రసాదించడానికి స్వామివారు హంస వాహనంపై భక్తులను అను



గ్రహిస్తారు. ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారు హంసవాహనుడిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ బ్రహ్మోత్సవాలకు సినీ రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. హిట్ 1, హిట్ 2 చిత్రాల దర్శకుడు శైలేష్ కొలను, బొమ్మరిల్లు చిత్ర దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్, ప్రముఖ ఛాయాగ్రాహకులు విజయ చక్రవర్తి, సినీ నిర్మాతలు కృష్ణ సత్యనారాయణ రెడ్డి, మహేందర్ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తలు, ప్రముఖ సినీ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ రెడ్డి దంపతులు, ప్రధాన ధర్మకర్త నరసింహారెడ్డి దంపతులు, విజయసింహారెడ్డి దంపతులు, మాజీ ఎంపీటీసీ రాములు, రాజేశ్వర్, నరాల సుధాకర్, పృథ్వీ, ప్రవీణ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ ఇద్దరు సిబ్బందికి షోకాజ్ నోటీసులు

**బోధన్, నిజామాబాద్ జిల్లా 11 మార్చి(డీడీ9 వార్త) :**

నవీపేట మండలం మోకన్‌పల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల (కేజీబీవీ)లో బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాల నిర్వహణలో నెలకొన్న లోపాలు, గదుల్లో అపరిశుభ్రతను గుర్తించిన కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇంచార్జి స్పెషల్ ఆఫీసర్ కవిత, ఉపాధ్యాయురాలు రాజశ్రీకి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థల నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ పదో తరగతి విద్యార్థినులకు స్వయంగా పాఠాలు బోధించి, వారి బోధనా సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముచ్చటించిన ఆమె, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. ఏదైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా అధికారులకు ఫిర్యాదు చేయాలని, అనారోగ్య సమస్యలను అస్సలు నిర్లక్ష్యం చేయవద్దని విద్యార్థినులకు కలెక్టర్ భరోసా కల్పించారు.





## పట్టపగలే చోరీకి యత్నం : ముగ్గురు మహిళల అరెస్ట్

**బోధన్, నిజామాబాద్ జిల్లా 11 మార్చి(డీడీ9 వార్త) :**

సాలూర మండలంలోని హున్సా గ్రామంలో బుధవారం పట్టపగలే చోరీకి యత్నించిన ముగ్గురు మహిళలను గ్రామస్థులు పట్టుకుని పోలీసులకు అప్పగించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. చిత్తు కాగితాలు ఏరుకునే ముసుగులో గ్రామంలోకి ప్రవేశించిన సదరు మహిళలు ఎవరూ లేని సమయాన్ని గమనించి తాళం వేసి ఉన్న ఓ ఇంటి తాళాలను పగలగొట్టి లోపలికి చొరబడ్డారు. ఇంట్లో ఉన్న వంట పాత్రలు, నగదును దొంగిలించేందుకు ప్రయత్నిస్తుండగా, అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. గ్రామస్థులంతా ఒక్కటై ఆ ముగ్గురు మహిళలను పట్టుకుని పంచాయతీ కార్యాలయానికి తరలించారు. అనంతరం గ్రామ సర్పంచ్ శివకుమార్ పటేల్ వెంటనే బోధన్ రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్థుల ఆధీనంలో ఉన్న ముగ్గురు మహిళా నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, వారు గతంలో ఎక్కడైనా ఇటువంటి నేరాలకు పాల్పడ్డారా అనే కోణంలో లోతైన విచారణ చేపట్టినట్లు తెలిపారు. పట్టపగలే చోరీకి యత్నించిన ఈ ఘటనతో హున్స గ్రామస్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురికాగా, సకాలంలో స్పందించి దుండగులను పట్టుకున్న గ్రామస్థుల అప్రమత్తతను స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.

## మంజీరా నదిలో గల్లంతై యువకుడి మృతి

- **స్నేహితులతో కలిసి స్నానానికి వెళ్లి..**
- **కల్దుర్కి గ్రామంలో విషాద ఛాయలు**

**బోధన్, నిజామాబాద్ జిల్లా 11 మార్చి(డీడీ9 వార్త) :**

సరదాగా స్నేహితులతో కలిసి నదికి వెళ్లిన ఓ యువకుడు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాద ఘటన బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కల్దుర్కి గ్రామానికి చెందిన అంతేష్ (18) అనే యువకుడు బుధవారం తన ముగ్గురు స్నేహితులతో కలిసి కండ్గావ్ శివారులోని మంజీరా నదికి స్నానానికి వెళ్లాడు. నదిలో ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తూ అంతేష్ లోతైన ప్రాంతంలోకి వెళ్లి నీటిలో మునిగిపోయాడు. గమనించిన స్నేహితులు అతడిని కాపాడేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. జలగాళ్ల సహాయంతో గాలింపు చేపట్టి, కొద్దిసేపటికే అంతేష్ మృతదేహాన్ని వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో కల్దుర్కి గ్రామంలోని ఆ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# ప్రతి గాయం ఒక సంతకమే..

## ఇన్‌స్టాలో మంచు మనోజ్ స్ఫూర్తిదాయక పోస్ట్

- డేవిడ్ రెడ్డి' సినిమా కోసం జిమ్‌లో కసరత్తులు చేస్తున్న మంచు మనోజ్
- సాకులు చెప్పకుండా కఠినంగా శ్రమిస్తున్నట్టు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్
- హనుమ రెడ్డి దర్శకత్వంలో పీరియడ్ యాక్షన్ డ్రామాగా చిత్రం
- హీరోయిన్‌గా ఉక్రెయిన్ నటి మరియా రియాబోషప్కా



నటుడు మంచు మనోజ్ తన రాబోయే చిత్రం 'డేవిడ్ రెడ్డి' కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాడు. గత మూడు వారాలుగా జిమ్‌లో కఠినమైన కసరత్తులు చేస్తూ, తన పాత్రకు అవసరమైన ఫిజిక్‌ను సిద్ధం చేసుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో తన పట్టుదల గురించి వివరిస్తూ ఆయన సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది.
"మూడు వారాల క్రితం ఒక నిర్ణయం తీసుకున్నాను. ఇక సౌకర్యానికి తావు లేదు. సాకులు చెప్పడం లేదు. సోమవారం నుంచి మొదలుపెడదాం అనే ఆలోచన లేదు. మళ్లీ రియల్ స్టంట్స్ మోడ్‌లోకి వచ్చేశాను" అని మనోజ్ తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో రాశాడు. యాక్షన్ సినిమాల్లో నటించడం సాధ్యం కాదని, ప్రతి దెబ్బ, ప్రతి పతనం నిజంగానే ఉండాలని ఆయన పేర్కొన్నాడు. "శరీరమే మన నైపుణ్యం అయినప్పుడు, షార్ట్‌కట్‌లు ఆత్మద్రోహంతో సమానం. ప్రతి గాయం ఒక సంతకం" అని ఆయన వ్యాఖ్యానించాడు.
బాక్సింగ్ దిగ్గజం మహమ్మద్ అలీ మాటలను గుర్తుచేస్తూ "అసలైన పోరాటం లైట్ల వెలుగులో కాదు, జిమ్ లోనే! ఎవరూ చూడని జిమ్‌లోనే గెలుస్తాం లేదా ఓడిపోతాం" అని మనోజ్ పేర్కొన్నాడు. ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని, కానీ 21 రోజుల క్రితం ఉన్న మనిషిని ఇప్పుడు కాదని, ప్రస్తుతానికి ఇది చాలని ఆయన తెలిపాడు.
హనుమరెడ్డి యక్కంటి దర్శకత్వంలో 'డేవిడ్ రెడ్డి' ఒక పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇటీవలే ఈ చిత్రంలో ఉక్రెయిన్ నటి మరియా రియాబోషప్కా హీరోయిన్‌గా నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో ఆమె 'క్లారా విట్మోర్' అనే పాత్రలో కనిపించనుంది. పాన్‌ఇండియా స్థాయిలో వస్తున్న ఈ చిత్రంలోకి ఆమెకు మనోజ్ సాదర స్వాగతం పలికాడు.

# నార్త్ అమెరికాలో పవన్ ఊచకోత




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, శ్రీలీల, రాశి ఖన్నా హీరోయిన్లుగా హరీష్ శంకర్ దర్శకత్వంలో ఉస్తాద్ భగత్ సింగ్ అనే చిత్రం రూపొందింది. దేవిశ్రీప్రసాద్, తమన్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ వారు నిర్మించారు. మార్చి 19వ తేదీన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడడంతో, ఇప్పటికే ఈ మూవీకి సంబంధించిన నార్త్ అమెరికా ప్రీమియర్ టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. ఈ మూవీని నార్త్ అమెరికాలో ప్రత్యంగిరా సినిమాస్ సంస్థ పెద్ద ఎత్తున విడుదల చేస్తుంది.
తాజాగా ఈ సంస్థ వారు ఇప్పటివరకు ఈ సినిమాకు సంబంధించిన ఐదు వేల ప్లస్ టికెట్లు నార్త్ అమెరికాలో సేల్ అయినట్లు అధికారికంగా ప్రకటించింది. మార్చి 19వ తేదీన విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రీమియర్ షోలను నార్త్ అమెరికాలో మార్చి 18వ తేదీనే ప్రదర్శించనున్నారు. పవన్, హరీష్ కాంబోలో చాలా ఏళ్ల క్రితం గబ్బర్ సింగ్ అనే సినిమా వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. గబ్బర్ సింగ్ లాంటి సక్సెస్ తర్వాత వీరిద్దరి కాంబోలో తెరకెక్కిన సినిమా కావడంతో, ఈ మూవీపై పవన్ అభిమానులతో పాటు సాధారణ సినీ ప్రేమికుల్లో కూడా మంచి అంచనాలు ఉన్నాయి.
ఇప్పటికే ఈ మూవీకి సంబంధించిన ప్రమోషన్లను మొదలుపెట్టగా, ఎక్కువ శాతం హరీష్ శంకర్ మాత్రమే అందులో పాల్గొంటూ వస్తున్నాడు. పవన్ కళ్యాణ్, శ్రీలీల, రాశి ఖన్నా ఇప్పటివరకు ఎక్కువ శాతం ఈ సినిమా ప్రమోషన్లలో పాల్గొనలేదు. మరికొన్ని రోజుల్లోనే ఓ భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేయడానికి ఈ మూవీ బృందం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. దానికి పవన్ కళ్యాణ్‌తో పాటు ఈ సినిమాలో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులు హాజరుకాబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. ఇక ఈ సినిమా ఏ స్థాయిలో జనాలను ఆదరిస్తుందో చూడాలి.

# స్టార్ల ఖర్చుల రచ్చపై స్పందించిన తాప్సీ..

బాలీవుడ్‌లో ఇప్పుడు స్టార్ హీరోల పారితోషికాల కంటే వారి వెంట ఉండే సిబ్బంది ఖర్చులే నిర్మాతలకు పెద్ద తలనొప్పిగా మారాయి. మేకప్, హెయిర్ స్టైలిస్ట్, పర్సనల్ అసిస్టెంట్స్ ఇలా ఒక్కొక్క హీరో వెంట భారీ టీమ్ ఉండటం వల్ల బడ్జెట్ తడిసి మోపెడవుతోందని చర్చ జరుగుతోంది. ఈ వివాదంపై టాలెంటెడ్ బ్యూటీ తాప్సీ పన్ను తనదైన శైలిలో స్పందించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ప్రతి హీరో వెంట ఐదారుగురు మనుషులు ఉంటారనేది కేవలం ఒక అపోహ మాత్రమేనని తాప్సీ తేల్చి చెప్పారు. "నేను ఇండస్ట్రీలోని దిగ్గజాలైన షారుఖ్ ఖాన్, అక్షయ్ కుమార్, అమితాబ్ బచ్చన్ వంటి వారితో పనిచేశాను. ముఖ్యంగా షారుఖ్ సార్‌తో చేస్తున్నప్పుడు ఆయన చుట్టూ భారీగా మనుషులు ఉండటం నేను చూడలేదు. అంత పెద్ద స్టార్లే చాలా సింపుల్‌గా ఉంటారు. కాబట్టి, ప్రతి నటుడు ఇలాగే భారీ ఖర్చులతో ఉంటారని అనడం తప్పు" అని ఆమె చెప్పుకొచ్చారు.
నటీనటుల వెంట ఉండే టీమ్ వల్ల బడ్జెట్ పెరుగుతోందని ఇంటర్వ్యూల్లో ఫిర్యాదు చేస్తున్న నిర్మాతలపై తాప్సీ సెటైర్లు వేశారు. "ఒకవైపు స్టార్ల టీమ్ వల్ల ఖర్చులు పెరుగుతున్నాయని నిర్మాతలు కంప్లైంట్ చేస్తున్నారు. కానీ, మళ్లీ అవే కండిషన్లు పెట్టే నటీనటులకే ఎందుకు అవకాశాలు ఇస్తున్నారు? వాళ్ళు అడిగింది ఇస్తూ.. బయటకు వచ్చి మాత్రం వాళ్లు ఎక్కువ అడుగుతున్నారని అనడం ఏంటి? ఇలాంటి పద్ధతి మార్చుకోవాలి లేదా ఫిర్యాదు చేయడం ఆపేయాలి. బయట ఇంటర్వ్యూల్లో చెప్పేది ఒకటి.. నిజ జీవితంలో చేసేది మరొకటి అయితే ప్రజలు దేన్ని నమ్మాలి?" అని ఆమె నిలదీశారు. అనురాగ్ కశ్యప్, కరణ్ జోహార్ వంటి దర్శకులు ఇప్పటికే ఈ 'ఎన్‌టూరాజ్' ఖర్చులపై పెదవి విరిచిన సంగతి తెలిసిందే. దీనిపై తాప్సీ స్పందిస్తూ.. సమస్య నిజంగా ఉంటే దాన్ని పని ఇచ్చే




# మీ చెడు ఆలోచనలను మీతోనే ఉంచుకోండి



తనపై వచ్చిన ట్రోల్స్‌పై కోలీవుడ్ నటుడు రవి మోహన్ (జయం రవి) స్పందించారు. మహిళలే కరెక్ట్ అని చాలా మంది అనుకుంటారని, కానీ అసలైన బాధితులు పురుషులే అని పేర్కొన్నారు. "ప్రేమించిన వారి కోసం నేను ఏం చేశానన్నది ఏదో ఒక రోజు మీకు తెలుస్తుంది. నన్ను ఇలా బతకనివ్వండి. మీ చెడు ఆలోచనలను మీతోనే ఉంచుకోండి" అంటూ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.
తన భార్య ఆర్తి నుంచి విడాకులు తీసుకున్నట్లు రవి మోహన్ 2024లో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలోనే.. గాయని కెనీషాతో ఆయన రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ రూమర్స్ వచ్చాయి. రవి మోహన్ దర్శకత్వం వహిస్తున్న ఓ కొత్త సినిమా ప్రారంభోత్సవానికి కెనీషా హాజరయ్యారు. ఆ వేడుకలో తాము కలిసి దిగిన ఫొటోలను నటుడు కొన్ని రోజుల క్రితం షేర్ చేశారు. దీంతో, ఆయన వైఖరిని వ్యతిరేకిస్తూ కొందరు నెటిజన్లు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే రవి మోహన్ రియాక్ట్ అయ్యారు.
'పరాశక్తి'లోని ఓ కీలక పాత్రతో ప్రేక్షకులను ఇటీవల పలకరించారు రవి మోహన్. ప్రస్తుతం 'బ్రో కోడ్'లో నటిస్తున్నారు. యోగిబాబు

# మధుబాల బయోపిక్‌లో అనీత్ పడ్డా!

'సైయారా' చిత్రం బ్లాక్ బస్టర్ విజయంతో బాలీవుడ్‌లో ఒక్కసారిగా క్రేజీ బ్యూటీగా మారిపోయింది అనీత్ పడ్డా. అందం, నటనతో యూత్‌ను సైతం మెస్మరైజ్ చేస్తున్న ఈ అమ్మడు వరుస ఆఫర్లు అందుకున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే ఓ స్టార్ నటి బయోపిక్‌లో నటించబోతున్నట్లు టాక్. దివంగత నటి మధుబాల బయోపిక్ తెరకెక్కబోతున్నట్లు గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. మొన్నటి వరకు ఈ బయోపిక్‌లో కియారా అద్వానీ నటిస్తున్నట్లు వార్తలు రాగా.. ఆమె నటించడం లేదని టీమ్ క్లారిటీ ఇచ్చారు. ఇప్పుడు ఈ బయోపిక్ క్రేజీ బ్యూటీ అనీత్ పడ్డా దగ్గరకు వెళ్లగా ఆమె ఓకే చెప్పిందట. అంతే కాకుండా.. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే అనీత్ పడ్డా సైన్ కూడా చేసినట్లు బాలీవుడ్ మీడియా వర్గాల నుంచి సమాచారం. దీనికి సంబంధించి ఇతర వివరాలను గోప్యంగా ఉంచినట్లు తెలుస్తుండగా.. చిత్రీకరణ త్వరలో ప్రారంభమవుతుంది. తుది తారాగణాన్ని త్వరలో వెల్లడిస్తామని



# ఆ నిర్మాత చేతికి 'బైకర్', 'భోగి' డిజిటల్ హక్కులు

టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి క్రేజ్ కలిగిన నటులలో శర్వానంద్ ఒకరు. హీరోగా కెరీర్ను ప్రారంభించిన తర్వాత వరుసగా చాలా విజయాలను అందుకొని తక్కువ సమయంలోనే మంచి స్థాయికి చేరుకున్న ఈ నటుడు ఆ తర్వాత భారీ అపజయాలను ఎదుర్కొన్నాడు. అలాంటి సమయంలోనే ఈయనకు ఒకే ఒక జీవితం, మనమే సినిమాలతో పరవాలేదు అనే స్థాయి విజయాలు దక్కాయి.
శర్వానంద్ నటించిన నారి నారి నడుమ మురారి చిత్రం ఈ సంక్రాంతి సందర్భంగా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ చిత్రంతో ఈ నటుడు ఫామ్‌లోకి వచ్చేసాడు. ప్రస్తుతం ఈ హీరో బైకర్, భోగి చిత్రాల్లో నటిస్తున్నాడు. బైకర్ చిత్రానికి అభిలాష్ సంకల్ప రెడ్డి, 'భోగి'కి సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ రెండు చిత్రాల షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. శర్వానంద్ నటించిన సినిమాలు ఈ మధ్య కాలంలో మళ్లీ మంచి విజయాలు సాధిస్తుండడంతో ఈయన సినిమాలకు మంచి డిమాండ్ ఏర్పడింది.
దాంతో బైకర్, భోగి సినిమాల డిజిటల్ రైట్స్ భారీ ధరకు అమ్ముడుపోయినట్లు తెలుస్తోంది. తాజాగా శర్వానంద్ నటించిన నారీ నారీ నడుమ మురారి డిజిటల్ హక్కులను మొదట మ్యాంగో రామ్ సొంతం చేసుకున్నారు. ఆ తర్వాత దానిని వేరే ఓటీటీ సంస్థకు అమ్ముకున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న బైకర్, భోగి సినిమాల హక్కులను కూడా మ్యాంగో రామ్ సొంతం చేసుకున్నట్లు, అందుకు సంబంధించిన డీల్ కూడా ఇప్పటికే క్లోజ్ అయినట్లు విశ్వసనీయ వర్గాల నుండి సమాచారం అందుతుంది.





# పేరుకు స్టార్ డైరెక్టర్.. కానీ 'సుకుమార్'కు ఇలాంటి అలవాటు ఏంటి?

టాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ డైరెక్టర్లలో ఒకరైన సుకుమార్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈ దర్శకుడు పుష్ప పార్ట్ 1, పార్ట్ 2 చిత్రాలతో ఇండియావ్యాప్తంగా గుర్తింపును సంపాదించుకున్నాడు. సుకుమార్ తన దగ్గర పనిచేసే శిష్యులందరినీ కూడా ఎంతో ఎంకరేజ్ చేస్తారు. దానితో ఈయన దగ్గర పనిచేసిన ఎంతో మంది ప్రస్తుతం దర్శకులుగా అద్భుతమైన స్థాయిలో ఉన్నారు. తాజాగా ఈ దర్శకుడి శిష్యుడు హుస్సేన్ షా కిరణ్ 'మృత్యుంజయ్' చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు.
ఈ చిత్రంలో శ్రీ విష్ణు హీరోగా నటించాడు. మార్చి 6న విడుదలైన ఈ సినిమా మంచి టాక్ తెచ్చుకొని విజయవంతంగా థియేటర్లలో ప్రదర్శించబడుతోంది. తాజాగా హుస్సేన్ షా కిరణ్, సుకుమార్ గురించి ఎన్నో ఇంట్రెస్టింగ్ విషయాలను చెప్పుకొచ్చాడు. ఈ దర్శకుడు మాట్లాడుతూ... సుకుమార్ గారు ఎంత బిజీగా ఉన్నా తన శిష్యులు కథ చెప్పడానికి వెళితే దాన్ని వింటారు, అలాగే వారు ఎలాంటి తప్పులు చేయకుండా వారిని గైడ్ చేస్తారు. మృత్యుంజయ్ స్టోరీ మొత్తం పూర్తయ్యాక ఒకసారి వింటారా సార్ అని అడిగాను, ఆ సమయంలో ఆయన పుష్ప పనుల్లో చాలా బిజీగా ఉన్నాడు, వింటారో లేదో అనుకున్నాను. కానీ ప్రత్యేకంగా నాకు టైం కేటాయించి స్టోరీ మొత్తం విన్నాడు. ఆ తర్వాత నేను ఎలాంటి తప్పులు చేయకుండా ఉండేందుకు కథ బాగానే ఉందా సార్ అని అడిగాను, దానికి ఆయన స్టోరీ సూపర్ గా ఉంది. కానీ నువ్వు ఇందులోని ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించిన తర్వాత నాకు చూపించు అన్నారు. సుకుమార్ గారు ఎక్కువ శాతం రాత్రి పూట కారులో కూర్చొని అలా తిరుగుతూ స్టోరీ వింటారు, అలా డ్రైవ్ చేస్తూ ఎయిర్ పోర్ట్ కి వెళ్లి కాఫీ తాగి కూడా వస్తుంటారు. ఒకరోజు స్టోరీ వింటూ వింటూ ఆయన ఇంటి వరకు వెళ్ళాము, దానితో ఆయన ఇప్పుడు నన్ను ఇక్కడికి ఎందుకు తీసుకోచ్చావ్, నేను మళ్ళీ షూటింగ్కి వెళ్ళాలి అన్నారు. అలా ఆయన ఎంత బిజీగా ఉన్నా మాకు చాలా టైం ఇస్తారు అని హుస్సేన్ షా కిరణ్ చెప్పుకొచ్చాడు.

# ఇంత అందగత్తెకు ఇలాంటి అవకాశాలా..

మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ వెరీ హాటెస్ట్ బ్యూటీ మేధా శంకర్ తెలుగు ప్రేక్షకులకు పెద్దగా తెలియకపోయినా ఈమె హిందీ సినీ లవర్స్ కి మాత్రం సుపరిచితమే. మేధా 1 ఆగస్టు 1997లో జన్మించింది. ఈ బ్యూటీ బ్రిటీష్ మిని సిరీస్ బీచమ్ హౌస్ (2019)తో తన నటనను ప్రారంభించింది. ఈమె 12th ఫెయిల్ చిత్రంలో నటించింది.
ఈ సినిమా మంచి విజయం సాధించడం, ఇందులో ఈ చిన్నదాని నటనకు మంచి ప్రశంసలు దక్కడంతో ఈ సినిమా ద్వారా నటిగా ఈమెకు మంచి గుర్తింపు వచ్చింది. ఇంతటి విజయం తర్వాత ఈ బ్యూటీకి వరుస పెట్టి అవకాశాలు దక్కుతాయని చాలామంది భావించారు. కానీ 12th ఫెయిల్ తర్వాత చెప్పుకోదగ్గ క్రేజ్ ఉన్న సినిమాల్లో మేధాకి అవకాశాలు రాలేదు.
దానితో ఈమెకు అందం, అభినయం, నటన అన్నీ ఉన్నా ప్రస్తుతం మాత్రం ఓ చిన్న నటిగానే కెరీర్ను కొనసాగిస్తుంది. సినిమాల్లో అప్పుడప్పుడు అందాలను ఆరబోస్తున్న ఈ నటి సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటూ అనేక సందర్భాలలో తన హాట్ ఫోటోలను పోస్ట్ చేస్తూ వస్తుంది. తాజాగా ఈ చిన్నదానికి సంబంధించిన ఫోటోలు పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈ బ్యూటీ తన 'ఇన్ స్టా'లో వెరీ హాట్ లుక్ లో ఉన్న గ్రీన్ కలర్ స్లీవ్ లెస్ డ్రెస్ వేసుకొని చున్నీని పక్కకి వేసి తన నడుము, ఎద మరియు బ్యాక్ అందాలు ప్రదర్శితమయ్యేలా ఫోటోలకు స్టిల్స్ ఇచ్చింది. ఇందులో ఈమె సూపర్ హాట్ లుక్లో ఉండడంతో మేధాకి సంబంధించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.తాజాగా ఈ బ్యూటీ పోస్ట్ చేసిన ఈ ఫోటోల కింద చాలామంది అద్భుతమైన అందం, అంతకుమించిన అభినయం అన్నీ ఉన్న ఈమెకి స్టార్ హీరోస్ సినిమాల్లో ఎందుకు అవకాశాలు రావడం లేదో తెలియదని కామెంట్స్ పెడుతున్నారు. అలాగే మరి కొంతమంది సూపర్, గార్జియస్

